లాటరీ ద్వారా సీట్ల కేటాయింపు

శ్రీకాకుళం సిటీ: విద్యా హక్కు చట్టం ప్రకారం 2025- 26 విద్యా సంవత్సరానికి గానూ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న పిల్లలు (అనాథలు, హెచ్ఐవి బాధితులు, వికలాంగులు), ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, ఒసికి చెందిన పిల్లలకు ఒకటో తరగతిలో ప్రవేశం కోసం లాటరీ ద్వారా సీట్లు కేటాయించనున్నట్లు సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డాక్టర్ ఎస్.శశిభూషణ్ ఒక ప్రకటనలో తెలిపారు. వారి నివాస సమీపంలోని ఐబి, సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ, స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న అన్ని ప్రైవేటు, అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను సంబంధిత పాఠశాలల్లో, పాఠశాల వెబ్సైట్లలో పరిశీలించవచ్చని సూచించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 31లోగా కేటాయించిన పాఠశాలలో తప్పనిసరిగా జాయిన్ కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబరు 9440484672, టోల్‌ఫ్రీ నంబరు 1800 425 8599 సంప్రదించాలని పేర్కొన్నారు.

మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం

- వామపక్షాల నాయకుల పిలుపు
- స్మార్ట్ మీటర్లతో ప్రజలపై భారం
- ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలి
- పలుచోట్ల విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినం

శ్రీకాకుళం సిటీ : ర్యాలీ నిర్వహిస్తున్న వాపమక్ష నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

విద్యుత్ పోరాటంలో అమరుల స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. వామపక్షాల ఆధ్వర్యాన జిల్లాలోని పలుచోట్ల విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని గురువారం నిర్వహించారు. విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడీ - అదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్‌మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతాం' అని వామపక్షాల నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. 2000లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలు, విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటంలో బషీర్‌బాగ్ కాల్పుల్లో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామికి నివాళులర్పించారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించిన విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు డి.గోవిందరావు, చాపర వెంకటరమణ, తాండ్ర ప్రకాష్ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టండని యువగళం పాదయాత్రలో లోకేష్ పిలుపునిచ్చారని, అధికారంలోకొచ్చాక అదానీ స్మార్ట్ మీటర్లు బిగించడం మోసం కాదా అని ప్రశ్నించారు. టైమ్ ఆఫ్ ది డే విధానం పేరుతో పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు, సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మరో రేటు, చలికాలం ఒక రేటు, వేసవికాలం ఒక రేటు ఉంటుందని తెలిపారు. ఈ విధంగా ప్రజలను అదానీ కంపెనీ దోపిడీ చేస్తుందని చెప్పారు. ఇప్పటికే పెరిగిన విద్యుత్ బిల్లులతో సామాన్య ప్రజలు గగ్గోలు పెడుతున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు టిడిపి కూటమి కరెంటు ఛార్జీలు పెంచబోమని, బాదుడు ఆపుతామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అదానీ స్మార్ట్ మీటర్లు ఖర్చులు నిమిత్తం 93 నెలల్లో అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని చెప్పారు. ఇళ్లకు బిగించకుండా ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాయని తెలిపారు. ఇక్కడ బిజెపి, టిడిపి డబుల్ ఇంజిన్ సర్కారు విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసే కుట్రలో భాగంగానే స్మార్ట్ మీటర్లు పెడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో రెండు కోట్ల మీటర్లు పెట్టి రూ.25 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసి దోపిడీ చేయడానికి పూనుకుంటోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.కృష్ణమూర్తి, కె.మోహనరావు, పి.తేజేశ్వరరావు, ఆర్.ప్రకాశరావు, ఎం.గోపి, కె.సూరయ్య, వామపక్షాల నాయకులు డి.గణేష్, ఎస్.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం : మండల కేంద్రంలోని రామతీర్థాలు కూడలి వద్ద విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని నిర్వహించారు. విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్.అమ్మన్నాయుడు, వెలమల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : మండల కేంద్రంలో విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని నిర్వహించారు. విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, సిపిఎం నాయకులు టి.నందోడు, ఎపిఎస్ బిసిఎల్ డిపో హమాలీస్ యూనియన్ నాయకులు డి.బంగార్రాజు, టి.రామారావు, ఎన్.రమణ తదితరులు పాల్గొన్నారు.

బూర్జ : మండలంలోని తిమడాంలో విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని నిర్వహించారు. విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎ.సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కంట అప్పలనాయుడు, ఎం.గణేష్, కె.మోహనరావు, కె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : మండల కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద వామపక్షాల ఆధ్వర్యాన విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని నిర్వహించారు. విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంగరాపు సింహాచలం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాసరావు, ఎన్.నారాయణరావు, కె.నర్సింహులు, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : మండల కేంద్రంలో విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని నిర్వహించారు. విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.షణ్ముఖరావు, కొల్లి ఎల్లయ్య, బి.వాసుదేవరావు, ధర్మారావు, ఎ.వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం : మండలం కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు పోలాకి సాంబమూర్తి, మహాలక్ష్మి, దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పలాస : కాశీబుగ్గలోని గాంధీ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యాన విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని నిర్వహించారు. విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.గణపతి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు తామాడ సన్యాసిరావు, ఎఐవైఎఫ్ నాయకులు సిహెచ్.రవి, పిడిఎస్‌యు నాయకులు ఎం.వినోద్, ఎపి రైతుసంఘం నాయకులు టి.అజయ్ కుమార్, ఎఐకెయం నాయకులు ఎం.రామారావు తదితరులు పాల్గొన్నారు.

మందస : మండలంలోని రాధాకృష్ణాపురంలో సిఐటియు భవనం వద్ద విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని నిర్వహించారు. విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.దేవేంద్ర, కె.కేశవరావు, ఎం.ధర్మారావు, దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : మండల కేంద్రంలో విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినాన్ని నిర్వహించారు. విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్, నిమ్మక అప్పన్న, రాములు, ప్రజాసంఘాల నాయకులు పి.రమేష్, సురేష్, రమణ, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

బూర్జ : ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

మందస : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నరసన్నపేట : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఎచ్చెర్ల : ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

నందిగాం : ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

కొత్తూరు : ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

పలాస : ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

టెక్కలి రూరల్ : ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

ఎరువుల కొరత లేకుండా పటిష్ట చర్యలు

- బఫర్ నిల్వలూ కేటాయింపు
- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

జిల్లాలో రైతులకు ఎరువుల కొరత లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మండలంలోని నిమ్మాడలో గల క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు అలస్యం కావడంతో యూరియాకు డిమాండ్ పెరిగిందన్నారు. పూర్తిస్థాయిలో ఎరువులు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం బఫర్ నిల్వగా ఉంచిన 500 మెట్రిక్ టన్నులనూ రైతులకు అందించాలని, పంపిణీలో ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా అవసరాలకు తగ్గట్టుగా ఎరువులు రావాల్సి ఉంటే, వాటినీ త్వరితగతిన తెప్పించి రైతుల అవసరాలకు అందించాలన్నారు. జిల్లాకు వచ్చిన ఎరువులు, పంపిణీ చేసిన వివరాలను వ్యవసాయశాఖ అధికారులు మంత్రికి వివరించారు. నేరుగా వ్యవసాయ శాఖ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, జిల్లాకు ఇంకా రావాల్సిన ఎరువులను తక్షణమే పంపించాలని ఆదేశించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేరకు ఎరువులు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమావేశంలో వ్యవసాయ శాఖ జెడి త్రినాథరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో సాగు సులభతరం

వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత సహాయంతో పంటల సాగు రైతులకు బహుళ ప్రయోజనకరంగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన నిమ్మాడలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా డ్రోన్ సాయంతో నానో యూరియా, నానో డిఎపి పిచికారీ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికతతో వ్యవసాయం సులభతరం కానుందని.. సమయం ఆదా, శ్రమతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చని చెప్పారు. జిల్లాలో 20 డ్రోన్లు మంజూరు కాగా 18 రైతు సంఘాల గ్రూపులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. నమో దీదీ పథకం కింద సుమారు 11 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

అనంతరం నానో యూరియా, నానో డిఎపిని రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు జగన్మోహన్, గోవిందరావు, శ్రీనివాసరావు, ఇఫ్కో, కోరమాండల్ ఫెర్టిలైజర్ కంపెనీ ప్రతినిధులు లోకేష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వినతిపత్రాలను అందజేశారు. వచ్చిన వినతులను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు.

ఆవిష్కరణలను పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

క్వాంటం సాంకేతికతే రేపటి దిశ

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఎచ్చెర్ల: భవిష్యత్ ప్రపంచాన్ని ముందుకు నడిపేది క్వాంటం సాంకేతికతేనని కలెక్టర్ దినకర్ పుండ్కర్ అన్నారు. విద్యార్థులు ఈ రంగంలో చేస్తున్న ఆవిష్కరణలు రాష్ట్రానికి గర్వకారణమన్నారు. అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్-2025లో భాగంగా స్థానిక ట్రిపుల్ ఐటిలో అంతర్గత హ్యాకథాన్‌ను గురువారం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న ఆవిష్కరణ లను కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్వాంటం సాంకేతికతలతో జాతీయ రక్షణ, నావిగేషన్, సముద్ర పరిశోధనల కు అనువైన మార్గాలను అన్వేషించడానికి శ్రీకాకుళం ఆర్‌జియుకెటి ముందడుగు వేయడం అభినందనీయమన్నారు, ఈ విద్యా సంవత్సరం నుంచి 480 మంది విద్యార్థులు క్వాంటం రంగంలో ప్రత్యేక మైనర్ డిగ్రీని ఎంపిక చేసుకున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ తెలిపారు. ప్రత్యేక ల్యాబ్‌ల ఏర్పాటుకు విజ్ఞాన సాంకేతిక శాఖకు ప్రతిపాదన సమర్పించామని చెప్పారు. ఈ హ్యాకథాన్‌లో క్వాంటం కీ పంపిణీ విధానం, క్వాంటం స్థితి చిత్రీకరణ, సూపర్ డెన్స్ సంకేత పద్ధతులు వంటి ప్రాజెక్టులు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ అంతర్గత పోటీల్లో ఎంపికైన బృందాలు రాష్ట్రస్థాయి తదుపరి రౌండ్లలో ప్రాతినిధ్యం వహించనున్నాయి. ఎఒ ముని రామకృష్ణ, డీన్ ఎం.శివరామకృష్ణ, ఫైనాన్స్ అధికారి సిహెచ్.వాసు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, కంప్యూటర్ విభాగాధిపతి వై.రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు వద్దు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

శ్రీకాకుళం: ఆర్థికంగా వెనుకబడిన తరగతుల్లో చిన్న వయసులో వివాహాలు ఇంకా కొనసాగుతున్నాయని, ఇవి అనారోగ్య సమస్యలకు దారితీస్తాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. మండలంలోని సింగుపురంలో బాలబాలికలు, స్థానికులతో కలిసి గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల పుట్టబోయే పిల్లల భవిష్యత్‌పై ప్రతికూల ప్రభావం ఉండవచ్చని హెచ్చరించారు. చిన్న వయసులో వివాహాలు, వాటి కారణంగా వచ్చే సమస్యల విషయంలో న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నంబరుకు గానీ జిల్లా కోర్టులోని న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. పిల్లలను బాగా చదివించి, ఉన్నత స్థాయికి చేరేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో పిఎస్ఐ టి.వెంకటేష్, న్యాయవాది జి.ఇందిరా ప్రసాద్, ఆదిత్య నాయుడు, పంచాయతీ కార్యదర్శి ఎ.రమేష్, విఆర్ఒ బి.వి.ఆర్ విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

ధ్రువీకరణ పత్రాలు పరిశీలన

ధ్రువపత్రాల పరిశీలన కోసం నిరీక్షిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

జిల్లాలో డిఎస్‌సికి ఎంపికైన ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ ధ్రువీకరణ పత్రాల పరిశీలన గురువారం నిర్వహించింది. విశ్వ విజేత ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యాశాఖ అధికారులు పరిశీలన చేపట్టారు. జిల్లాలో 543 మంది ఎంపిక కాగా, 403 మందికి రాష్ట్ర విద్యాశాఖ కాల్ లెటర్లు ఆన్‌లైన్‌లో అందజేసింది. ఈ మేరకు హాజరైన వారి ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. డిఎస్‌సి సమయంలో అప్‌లోడ్ చేసిన అన్ని ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి, విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. శుక్రవారం మిగిలిన వారి పత్రాలను పరిశీలించనున్నారు. అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ధ్రువీకరణ పత్రాలు పరిశీలన పూర్తయ్యాక ఆన్‌లైన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాల కేటాయిస్తారు. గురువారం రాత్రి సైతం సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేశారు. రాష్ట్ర యూనిట్‌గా విద్యాశాఖ మార్గదర్శకాలకు లోబడి ఈ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు తెలిపారు.

నిబంధనలు తప్పనిసరి

శ్రీకాకుళం సిటీ: జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎస్‌పి కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు వినాయకుని మండపాలను గురువారం పోలీసులు సందర్శించారు. ఈ క్రమంలో వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులతో మాట్లాడారు. సిసి కెమెరాలు అవకాశం మేరకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100, 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. నిమజ్జనం సమయంలో పోలీసులు జారీ నిబంధనలు పాటించాలన్నారు.

సూచనలు చేస్తున్న పోలీసులు

మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

23 నుంచి కొత్తమ్మతల్లి జాతర

కోటబొమ్మాళి : కోటబొమ్మాళిలో కొలువైన కొత్తమ్మతల్లి జాతరను సెప్టెంబరు 23 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఈ జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. మండలంలోని నిమ్మాడలో గల క్యాంపు కార్యాలయంలో కొత్తమ్మతల్లి జాతర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శనానికి వచ్చే యాత్రికులకు ఇబ్బంది లేకుండా ప్రముఖ ఆలయాల తరహాలో క్యూలైన్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉచిత దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి వంద మీటర్లకు తాగునీరు, పాలు వంటి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తపేట నుంచి విద్యుత్ అలంకరణ చేయాలని సూచించారు. శోభాయాత్ర, క్రీడా పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కింజరాపు హరి వరప్రసాద్, బోయిన రమేష్, అజయ్, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీటిలో కుళ్లుతున్న వరినాట్లు

ఆందోళనలో అన్నదాతలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని నాగావళి నది పరివాహక ప్రాంత గ్రామాలైన తోటాడ, అక్కివరం గ్రామాలతో పాటు శ్రీకాకుళం రూరల్ మండలంలోని రాగోలు గ్రామానికి చెందిన పంట పొలాలు గడచిన నాలుగు రోజులుగా వర్షపు వరదనీటితో మునిగి ఉన్నాయి. ఖరీఫ్ ప్రారంభమై నానా అవస్థలు పడుతూ రైతులు పెట్టుబడులు పెట్టి ఎదలతో పాటు ఉబాలు కూడా పూర్తి చేశారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాలకు చెందిన పంట పొలాలు రెండుసార్లు పూర్తిస్థాయి నీటితో నిండిపోయాయి. మొదటిసారి అంతంత మాత్రమే నీరు నిల్వ ఉండడం వలన వరినాట్లు కూడా చిన్నవి కావడంతో కొంతమేర పరవాలేదని రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షపునీరు పంట పొలాల్లో చేరడంతో ప్రస్తుతం ఈ మూడు గ్రామాలకు చెందిన పంట పొలాలు నీట మునిగాయి. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకున్న వరి మొక్కలు గత నాలుగు రోజుల నుంచి పూర్తిస్థాయి నీటిలో మునిగి ఉండడంతో నాట్లు కుళ్లిపోతున్నాయని గ్రామానికి చెందిన రైతులు టి.రమణ, టి.బ్రహ్మం, పి. త్రిమూర్తి, వేణు, పి.రమణమూర్తి, వెంకటరావు, ప్రసాద్, మెట్ట వాసు తదితర రైతులు ఆవేదన



నీట మునిగిన పంట పొలాల్లోని వరినాట్లు

వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి పంట పొలాలు మునిగి ఉండటంతో వరి మొక్కలు ఎంత వరకు నిలుస్తాయోనని, ఖరీఫ్ సాగుకు అనుకూలంగా ఉండాలంటే ఏమి చేయాలని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావును వివరణ కోరగా ఎఒ మాట్లాడుతూ ఈ మూడు గ్రామాలకు చెందిన కొంత ప్రాంతంలో ఉన్న పంట పొలాలు వర్షపునీటి కంటే ఆ ప్రాంతంలో ఉన్న రెండు సాగునీటి కాలువల నీరు పంట పొలాల్లోకి రావడం వలన వరి నాట్లు నీట మునిగాయని తెలిపారు. సిఎస్‌పి రహదారిలో చేపడుతున్న కల్వర్టుల నిర్మాణం వలన కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డుకట్ట పడడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగి నీటి నిల్వ ఉంటే వరి మొక్కలు కుళ్లిపోవడం ఖాయమన్నారు.

ఇరపాడు సంత ప్రారంభం

ప్రజాశక్తి- కొత్తూరు

మండలం మెట్టూరు బిట్-3 ఇరపాడులో గిరిజనుల సౌకర్యం భాగంగా నాబార్డు నిధులతో పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఎ పిఒ, స్వప్నిల్ జగన్నాథం, డిజిఎం కె.రమేష్‌కృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజనులు సంతన సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంత కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఐటిడిఎ నుంచి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. భవిష్యత్‌లో సంత అభివృద్ధికి తోడ్పడతామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వల సూర్యం, వైస్ ఎంపిపి లోతుగడ్డ తులసీ వరప్రసాదరావు, సర్పంచ్ కొయిలపు శ్రీనివాసరావు, పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజవర్గం టిడిపి ఇన్‌ఛార్జి పడాల భూదేవి పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఐటిడిఎ పిఒ

అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు గడువు పొడిగింపు

ఇఇ నర్సింహకుమార్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఆదేశాల మేరకు వినియోగదారులు తమ అదనపు విద్యుత్ లోడ్‌ను డిసెంబరు 31లోపు స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకునే అవకాశాన్ని ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ ఇఇ ఇ.నర్సింహ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. లోడ్‌ను క్రమబద్ధీకరించుకున్న వినియోగదారులకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వనున్నామన్నారు. ఇదివరకు మార్చి 1 నుంచి జూన్ 30 వరకు మాత్రమే ఈ అవకాశం కల్పించామన్నారు. వినియోగదారుల విజ్ఞప్తి మేరకు, ఎపిఇఆర్‌సి మార్గదర్శకాల ప్రకారం గడువును డిసెంబరు చివరి వరకు పొడిగించినట్లు సంస్థ ప్రకటించిందన్నారు. అదనపు లోడ్ క్రమబద్ధీకరణ వల్ల వినియోగదారులకు భద్రత, నిరంతర విద్యుత్ సరఫరా, ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. విద్యుత్ వినియోగదారులలో అవగాహనను పెంచేందుకు టెక్కలి సర్కిల్ పరిధిలో వివిధ ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత వినియోగదారులు తమ అదనపు లోడ్‌ను తక్షణమే క్రమబద్ధీకరించుకొని రాయితీని పొందాలని సూచించారు.

సోలార్‌తో లాభం

ప్రభుత్వ పిఎం సూర్య ఘర్ యోజన కింద సబ్సిడీతో సోలార్ విద్యుత్ వినియోగదారులకు అందజేస్తుందని, రూ.78 వేలు సబ్సిడీతో త్రీ కిలో వాట్స్ వరకు గృహ వినియోగదారులు సోలార్ సబ్సిడీని ఉపయోగించుకోవచ్చని చెప్పారు. డివిజన్‌లో ఇంతవరకు 1650 మంది దరఖాస్తు చేసుకున్నారని, దానిలో 664 మందికి సోలార్ ప్లేట్లను బిగించామని అన్నారు. సోలార్ ఎలక్ట్రికల్ గ్రిడ్ కి వెళ్తూ బిల్లును సరిసమానం చేస్తుందని చెప్పారు. దీని ద్వారా ఆ ప్రాంతంలో ఉండే అధిక లోడ్ సమస్యను నివారించవచ్చని

నర్సింహ కుమార్

చెప్పారు. సోలార్ రూఫ్ టాప్ గరిష్ఠ కాలపరిమితి 25 సంవత్సరాలు ఉంటుందని వినియోగదారులు పెట్టుబడికి ఐదు సంవత్సరాల్లోనే తీరు పోతుందని అన్నారు. తదుపరి 20 సంవత్సరాలు వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. అలాగే రైతులకు మోటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో బంజరు భూమి ఉంటే విద్యుత్‌శాఖ అక్కడ సోలార్ గ్రిట్స్ ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందజేస్తుందని తెలిపారు. దీనిపై విద్యుత్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. గృహ వినియోగదారులు వన్ కెవికి 5000 చొప్పున చెల్లిస్తే చాలన్నారు. మిగతా సొమ్ము బ్యాంకులో లోన్ ఇస్తాయని, ప్రభుత్వమే సబ్సిడీ అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు తిరగాల్సిన అవసరం లేదని, ఏజెన్సీ మీ దగ్గరికి వచ్చి పేపర్ వర్క్ అంతా పూర్తి చేసి బ్యాంకు లోన్ ఇప్పించే పని కూడా వారే చూస్తారని తెలిపారు.

పేరుకుపోయిన చెత్తను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ వెంకటేష్

అపారిశుధ్యంపై ఆర్‌డిఒ ఆగ్రహం

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని పద్మనాభపురం, పెంటిభద్ర, జయరామచంద్రపురం గ్రామాల్లో గురువారం ఆర్‌డిఒ జి.వెంకటేష్ గురువారం ఆకస్మికంగా పారిశుధ్య పనులను పరిశీలించారు. వీధుల్లో చెత్తా చెదారం, కాలువల్లో పూడికలు తీయకపోవడంతో, రోడ్లపై మురుగునీరు నిలిచి పోవడంతో మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలానే పారిశుధ్యం పనులు చేపడుతున్నారా? అంటూ మండిపడ్డారు. గ్రామాల్లో చెత్త చెదారం తొలగిస్తున్నారా? లేదా? అని ప్రశ్నించారు. రోజూ పారిశుధ్య పనులు చేయించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. తక్షణమే మున్సిపాలిటీలో పారిశుధ్యం మెరుగుపరచాలని, ఎక్కడైనా చెత్తా చెదారం నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఆయనతో మున్సిపల్ డిఇ కనకరాజు, ఎఇ కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ కొండే నర్సింహులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు

కళావేదిక ప్రారంభం

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని రాజపురంలో ఎంపిపి నిధులతో నిర్మించిన శ్రీరామ కళావేదిక గురువారం నాయకులు ప్రారంభించారు. ఎంపిపి నిధులు రూ.6 లక్షలతో నిర్మించిన శ్రీరామ కళావేదిక జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపిపి కడియాల పద్మ, వైసిపి మండల అధ్యక్షుడు కడియాల ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జెడ్‌పి, ఎంపిపి నిధులు ప్రజల అవసరాల మేరకు వినియోగిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.జానకిరావు, వైస్ ఎంపిపిలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, కో-ఆప్షన్ మెంబర్ పాండవ చంద్రశేఖర్, ఎంపిటిసిలు ఎస్.కృష్ణారావు, దుద్ది సతీష్, పి.కృష్ణారావు, నాయకులు పిరియా ఆనందరావు, యలమంచి నీలయ్య, పుల్లట జగదీష్, ఎన్ని అశోక్, సత్యనారాయణ ఫాడి, కె.ప్రసాదరావు, పిరియా వైకుంఠరావు, వై.సత్యం పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న ప్రకాష్

ప్రకాష్ ఔదార్యం

కవిటి: ఎంపిపి ప్రతినిధి, వైసిపి మండల అధ్యక్షుడు కడియాల ప్రకాష్ మరోసారి తన ఔదార్యం చాటుకున్నారు. మండలంలోని శిలగాం పంచాయతీ గుజ్జుపుట్టుగకు చెందిన మురపాల దుర్గారావుకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న దుర్గారావును గురువారం ప్రకాష్ పరామర్శించారు. అతని ఆరోగ్యంపై ఆరా తీసి జాగ్రత్తలు చెప్పారు. నిరుపేద కుటుంబానికి చెందిన దుర్గారావుకి గతంలో కూడా ప్రకాష్ రూ.11 వేలు వైద్యం కోసం అందించారు. కార్యక్రమంలో కొర్రాయి గోపాల్, మద్దెల దానయ్య, కడియాల మేఘనాథం, సీపాన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

టిడిపి సభ్యత్వంతో భరోసా

ఆమదాలవలస: టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి కుటుంబానికి భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం శ్రీకాకుళంలోని తన స్వగృహం వద్ద బూర్జ మండలానికి చెందిన బొడ్డు యశోదకు టిడిపి అందించిన రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయం చెక్కును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న కురుంపేటకు చెందిన టిడిపి కుటుంబ సభ్యుడు బొడ్డు లచ్చుము ప్రమాదవశాత్తు మరణించడంతో టిడిపి సభ్యత్వం ద్వారా ఆయన భార్య యశోద టిడిపికి ఆర్థిక సహాయ దరఖాస్తు చేసుకోగా రూ.5 లక్షల బీమా చెక్కును మంజూరు చేయడం జరిగిందన్నారు.

కృష్ణదాస్ పరామర్శ

నరసన్నపేట: మండలంలోని పెద్దబొరిగివలసలో మెండ తవుడు భార్య నరసమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మృతురాలి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఆరంగి మురళీధర్, జెడ్‌పిటిసి చింతు రామారావు, రాజపు అప్పన్న, నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆటో డ్రైవర్ల ధర్నా

ప్రజాశక్తి- రణస్థలం

ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆణ్వర్యంలో శుక్రవారం స్థానిక రణస్థలం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లు మహా ధర్నా నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం అమలు చేయడంతో ఆదాయం కోల్పోయిన డ్రైవర్లకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రణస్థలం, ఎచ్చర్ల, లావేరు, జి.సిగడం మండలాల నుంచి డ్రైవర్లు పాల్గొంటారన్నారు. ఉదయం 10.30 గంటలకు ఆటోలు, వ్యానులు, జీపు డ్రైవర్లు మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నాకు హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ ధర్నాలో ఆంధ్రప్రదేశ్ ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి పాల్గొంటారని తెలిపారు.

30న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లా ఉపాధికల్పన శాఖ ఆధ్వర్యంలో సుస్వదీప్ కంపెనీలో ఖాళీలను భర్తీ చేయడానికి ఉద్యోగ మేళా కోసం ఇంటర్వ్యూలు ఈ నెల 30న ఉదయం 10 గంటలకు నెహ్రూ యువ కేంద్రం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి కె.సుధ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్హత గల 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసు గల అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో పాల్గొనవచ్చన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.13 వేలు నుంచి రూ.20 వేలు వరకు వేతనం లభిస్తుందన్నారు. ఆసక్తి గల నిరుద్యోగులు సర్టిఫికెట్లు, బయోడేటాతో హాజరు కావాలన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

గుజరాత్ రాష్ట్రం నడియాడ్‌లో ఈనెల 30 నుంచి 1వరకు జరగనున్న 27వ జాతీయ బదిరుల వాలీబాల్ పోటీలకు జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. కోడిరామ్మూర్తి క్రీడా ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న గుంటుకు సునీల్, సోపేటి గోపీచంద్ సీనియర్ విభాగంలో రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వీరి ఎంపికపై జిల్లా వాలీబాల్ సంఘం ప్రతినిధులు ధర్మాన కృష్ణదాస్, సెక్రెటరీ కె.రామచంద్రుడు, పోలినాడు, పి.సుందరరావు, కోచ్ కె.హరికృష్ణ, జిల్లా క్రీడల అధికారి డా కె.శ్రీధరరావు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపించాలన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన సాధన సమితి

ప్రజాశక్తి- లావేరు

బుడుమూరు మండల సాధనకు బుడుమూరు పరిసర ప్రాంతాల గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యువకులు, వ్యాపారులు ఉమ్మడిగా గురువారం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావును కలిసి బుడుమూరు మండలం ఏర్పాటుపై వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ బుడుమూరు మండల విషయం రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. బుడు మూరు మండలం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని హామీఇచ్చారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

సెమినార్ పోస్టర్ విడుదల

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

స్థానిక పురుషుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 3, 4 తేదీల్లో నిర్వహించనున్న క్రోమాటోగ్రఫీ సఫరేషన్ సెమినార్ పోస్టర్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీరాములు అధ్యాపకులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఈ సెమినార్ నిర్వహిస్తామన్నారు. అనేక మంది నిపుణులు హాజరై పవర్ ప్రజెంటేషన్ చేస్తారని, విద్యార్థులు పలు సాంకేతిక అంశాలను నేర్చుకుంటారని చెప్పారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పాఠశాలల పనితీరు పరిశీలన

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని మజ్జిలిపేట, కోటిపల్లి, కనిమెట్ట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను గురువారం వమరవెల్లి డైట్ కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు జి.ఇందువదన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల పరిసరాలు, పరిశుభ్రత, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, విద్యార్థుల సామర్థ్యాలు, ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్, అసైన్మెంట్ బుక్స్, విద్యార్థుల ప్రాజెక్టులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ వంటి పలు అంశాలను పరిశీలించారు. ఈమెతో పాటు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఇందువదన

ఆకట్టుకున్న గణనాథులు

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని బొరివంకలో ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యాన గణపతి మహోత్సవాలు ఈసారి విశేషంగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏటా రూపాల్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తూ యాత్రిలను అలరిస్తున్న నిర్వాహకులు ఈసారి కదంబ పుష్పాలతో తీర్చిదిద్దిన గణనాథుడిని ఆవిష్కరించారు. కదంబ పుష్పాల సువాసనతో మంత్రముగ్ధులను చేస్తున్న గణపతి రూపం కళాత్మకతలోనూ, భక్తి భావంలోనూ అందరినీ మైమరపిస్తోంది. శిల్పకళలో నైపుణ్యం చూపిన శిల్పి బైరి తిరుపతి చేతుల మీదుగా రూపుదిద్దుకున్న ఈ పుష్ప విగ్రహం సమీప గ్రామాల నుంచి

కవిటి : కదంబ పుష్పాల గణపతి

పలాస : జీడి పిక్కలతో తయారు చేసిన వినాయకుడు

కూడా భక్తులను ఆకర్షిస్తోంది. 20 ఏళ్ల సేవా ప్రయాణంలో ఈ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చిన ఉద్దానం యూత్‌క్లబ్ సభ్యులు అందరి ప్రశంసలు పొందుతున్నారు.

పలాస : కాశీబుగ్గ తిలక్ నగర్ కాలనీలో జీడి పిక్క బొమ్మతో వినాయకుడు ప్రతిమ పలువురిని ఆకట్టుకుంది. జీడిపప్పు ఉత్పత్తిలో దేశంలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించిన పలాసకు గుర్తింపు వచ్చింది. ఒకే జిల్లా... ఒకే జీడి పప్పు అవార్డు మన ప్రాంతపు కష్టానికి, నాణ్యతకు, కీర్తికి నిదర్శనం. రైతు చెమటతో మొదలై, స్థానిక పరిశ్రమ కార్మికుల కృషితో రూపుదిద్దుకొని, మన దేశానికి చేరిన మన పలాస జీడిపప్పు. ఈ అవార్డు మన ఉత్పత్తి గొప్పతనాన్ని మాత్రమే కాదు, మన ఊరి కీర్తిని కూడ మరింత ఎత్తుకి తీసుకెళ్తుంది. పలాస అంటే జీడి పప్పు... జీడిపప్పు అంటే పలాసగా పేరు తెచ్చిపెట్టింది

మద్దతు ధరకే మొక్కజొన్న కొనుగోలు

ప్రజాశక్తి- లావేరు

రైతుల వద్ద నుంచి మద్దుతు ధరకే మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇఐడి ప్యారీ సంకిలి షుగర్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ వెంకట సూర్య అన్నారు. మండల కేంద్రం లావేరులో మొక్కజొన్న రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మొక్కజొన్న కొనుగోలులో విధివిధానాలు, రైతులకు అందించే సేవలపై వివరించారు. హామాలి, గోనెసంచులు, రవాణా ఖర్చులు ఎవరు భరించాలనే విషయాలపై రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. మొక్కజొన్న మద్దుతు ధరతో కొనుగోలు చేస్తామని, నగదు చెల్లింపులు సకాలంలో రైతుల

అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న జిఎం వెంకట సూర్య

ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. మొక్కజొన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మొక్కజొన్న కొనుగోలు హెడ్ కార్తికేయ, మేనేజర్ శ్రీరాం కుమార్, రైతులు అచ్చుతరావు, మహేష్, యినపకుర్తి సతీష్, రాంబాబు, శ్రీనువాసరావు, రామదాసు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

నరసన్నపేట: నరసన్నపేట పట్టణంలోని క్యాంటీన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గురువారం శంకుస్థాపన చేశారు. సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్న క్యాంటీన్ భవనం నిర్మాణం త్వరలో పూర్తవుతుందని, నిత్యం వేలాది మంది పేదలు, కూలీలు లబ్ధిపొందుతారని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసినందుకు సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఒ వెంకటేశ్వరప్రసాద్‌పాల్గొన్నారు.

శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రమణమూర్తి

మాట్లాడుతున్న మహమ్మద్ ఫయాజ్ అహ్మద్

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి- పలాస

చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ అహ్మద్ అన్నారు. గురువారం విద్యా వాహిని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.తిరుమలరావు అధ్యక్షతన మండల న్యాయ సేవ సంఘం ఆధ్వర్యాన గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. గిరిజనుల హక్కులు, సంక్షేమ పథకాల అమలు, బాల్యవివాహాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల బాలికలకు ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు ఉచిత న్యాయ సేవల టోల్ ఫ్రీ నంబరు 15100, బాలల రక్షణ ఫోన్ నంబరు 1098కి ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు కె.దేవరాజు, డాక్టర్ కె.లోకేశ్వరరావు, అంది రామకృష్ణ పాల్గొన్నారు.

వైద్యం కోసం ఆర్థికసాయం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

రోడ్డు ప్రమాదంతో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి వైద్యం కోసం ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ప్రతినిధులు రూ.12 వేలు ఆర్థికసాయం గురువారం అందజేశారు. మండలంలోని చినడోకులపాడుకు చెందిన ఎం.దుర్గాప్రసాద్ ఇటీవల సంభవించిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయమైంది. బ్రెయిన్లో రక్తం గడ్డ కట్టడంతో వైద్యులు ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందని చెప్పడంతో దాతల సహాయం కోసం ఎదురు చూశారు. ఈ విషయం తెలుసుకున్న సొసైటీ వ్యవస్థాపకుడు కీలు విజయ్‌కుమార్ దుర్గా ప్రసాద్ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డి కరుణాకర్, ఎంపిటిసి

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

కె.ఢిల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎ.రామకృష్ణ, ఉద్దానం హెల్పింగ్ సొసైటీ ప్రతినిధులు ఎస్.కిరణ్, బి.మోహనరావు, పాపారావు, రాజేష్‌కన్నా, గాయత్రి, నందు, హరిత తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠరావు మృతదేహం

విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాశక్తి- పలాస

మండలంలోని గోపాలపురానికి చెందిన యవ్వారి వైకుంఠరావు (62) గురువారం విద్యుదాఘాతంతో మృతి చెందారు. గ్రామానికి ఆనించి ఉన్న తన పొలంలో ఉదయం యూరియా జల్లేందుకు వెళ్లారు. అప్పటికే తెగి ఉన్న విద్యుత్ వైరుకు తాకడంతో షాక్‌కు గురై ప్రమాదస్థలంలోనే మృతి చెందారు. సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లారు. అక్కడ మృతి చెందడాన్ని గుర్తించి కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సిఐ పి.సూర్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె వివాహమైంది. కుమారుడు ఇతర ప్రాంతంలో ఉద్యోగం చేస్తున్నారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రాములు మృతదేహం

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కోటబొమ్మాళి: మండలంలోని హరిశ్చంద్రపురం రైలు నిలయం- తిలారు రైల్వేస్టేషన్ మధ్యలో గురువారం గుర్తు తెలియని రైలు ఢీకొని మండలం సరియా బొడ్డపాడుకు చెందిన చాప రాములు (55) మృతి చెందాడు. వ్యక్తిగత పనుల నిమిత్తం ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. పలాస జిఆర్‌పి హెడ్ కానిస్టేబుల్ మెట్ట సోమేశ్వరరావు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తు న్నారు. మృతుడుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

నేత్రాలు సజీవం

సావిత్రమ్మ (ఫైల్)

శ్రీకాకుళం సిటీ: నగరంలోని చిత్తరంజన్ వీధికి చెందిన బరాటం సావిత్రమ్మ (85) మృతి చెందడంతో ఆమె కుమారులు బరాటం మల్లికార్జున, బొజి బాబు, ఎల్. సంతోష్ నిర్ణయంతో నేత్రదానం చేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు ఆధ్వర్యంలో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్ర టెక్నీషియన్ పూతి సుజాత, చిన్ని కృష్ణ నేత్రాలను సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణా కేంద్రానికి అందజేశారు. నేత్రదానం చేయదలచిన వారు 7842699321 నంబర్‌ను సంప్రదించ వచ్చన్నారు. సెక్రటరీ బి. మల్లేశ్వరరావు, ట్రెజరర్ కె.దుర్గ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యక్తికి జైలు శిక్ష

కొత్తూరు : మండలంలోని నివగాం సీతారాం మోడ్రన్ రైస్ మిల్లులో పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం బిల్లుమడకు చెందిన రాగోలు బాలకృష్ణ ఐదేళ్ల క్రితం తాళం విరగొట్టి రూ.20 వేలు నగదును చోరీకి పాల్పడ్డాడు. అప్పట్లో కొత్తూరు ఇన్‌ఛార్జి ఎస్‌ఐగా దోనుబాయ్ ఎస్‌ఐ మహమ్మద్దు అమీర్ ఆలీ కేసు దర్యాప్తు చేశారు. దీనిపై గురువారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బాలకృష్ణకు రెండేళ్ల జైలు, రూ.పది వేలు నగదు జరిమానా విధించారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం సిటీ: స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో తెలుగు గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. పిజిలో 55 శాతం మార్కులు, యుజిసి నెట్ అర్హత, ఎపిసెట్, పిహెచ్‌డి అర్హత కలిగిన వారు ఆగస్టు 30న సంబంధిత సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే ఇంట ర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

పలాస : మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

స్మార్ట్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి- పలాస

రేషన్ సరుకులు బ్లాక్ మార్కెట్‌కి వెళ్లకుండా ఉండేందుకే కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని చినబడాంలో రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటారని, అందులో భాగంగానే వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, బి.నాగరాజు తహశీల్దార్, కళ్యాణచక్రవర్తి పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: పారదర్శక పాలన కూటమి ప్రభుత్వం లక్ష్యమని మండల తెలుగు యువత అధ్యక్షుడు కోనారి కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని కొండవూరు పంచాయతీలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఎంపిటిసి సూళ్ల చిట్టిబాబు, నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లండ ధనరాజ్, గ్రామ టిడిపి అధ్యక్షులు లండ సురేష్, ప్రధాన కార్యదర్శి దట్టి వేంకటేష్ రేషన్‌డీలర్ అప్పారావు, రెవెన్యూఅధికారి రాణి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులో రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన స్మార్ట్ రేషన్ కారులను వార్డు ఇన్‌ఛార్జి నందిగాం కోటేశ్వరరావు, 10వ వార్డు ఇన్‌ఛార్జీ నందికి జానీ, సచివాలయ సిబ్బంది హుస్సేన్‌తో దానంపేటలో డోర్ టు డోర్ కార్డులను పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్ నందిగాం సరస్వతి పాల్గొన్నారు.

బూర్జ: మండలంలోని పెద్దపేట గ్రామంలో కొత్త రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ అనేపు రామకృష్ణ నాయుడు స్మార్ట్ కార్డులను అందజేశారు. కూటమి నాయకులు కృష్ణదాస్, రెడ్డి మౌళితో పాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు. అలాగే నీలాదేవిపురంలో రేషన్ కార్డులను టిడిపి నాయకులు పంపిణీ చేశారు.

లావేరు: మండలంలోని తాళ్లవలస, రావివలస, సుభద్రాపురం గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి ముప్పిడి సుజాత, మాజీ సర్పంచ్ ముప్పిడి మురళీమోహనరావు, టిడిపి సీనియర్ నాయకులు దారపురెడ్డి కూర్మారావు, డీలర్ ముప్పిడి రమేష్, వి. రామచంద్రరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లావేరు : స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న సుజాత తదితరులు

పేదలకు సిఎం సహాయనిధి వరం

సోంపేట : చెక్కును అందజేస్తున్న బెందాళం అశోక్

ప్రజాశక్తి- సోంపేట

సోంపేట పట్టణానికి చెందిన పొట్నూరు సాయి రోహిత్‌కు కాలేయ వ్యాధి సోకింది. అతని చికిత్సకు సుమారు రూ.40 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన అతడి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తమ కుమారుడు రక్షించుకునేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తూ దాతలు కోసం ఎదురు చూశారు. స్థానిక వైశ్య సంఘ ప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ యువకుడి ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.8 లక్షలు నిధులు విడుదల చేయించి సంబంధిత చెక్కును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యువకుడు తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే స్పందించి ఆదుకోవడంపై కృతజ్ఞత తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఎస్.చంద్రమోహన్, ఎం.కుమార్, సిహెచ్.శేఖర్, సానా షణ్ముఖరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ: పేదలకు సిఎం సహాయనిధి వరమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన ఎనిమిది నిరుపేద కుటుంబాలకు విశాఖ ఎ కాలనిలోని టిడిపి కార్యాలయంలో గురువారం సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. బాధితులు వీధుల శ్రీనివాస్ రూ.1,02,143, ముంజేటి మహేష్ రూ.62,470, జాగిలంకి హరిశంకర్ వరప్రసాద్ రూ.62,557, గండి సీతారత్నం రూ.35,800, ఉంగటి వీరప్పడు రూ.23,500, బమ్మిడి రాములమ్మ రూ.55,7786, ముదసలి రాంబాబు రూ.30 వేలు, యర్ర రమణమ్మకు రూ.20,524 సిఎం సహాయనిధిని చెక్కులను అందజేశారు. కష్టాల్లో ఉన్న వారు సిఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

శ్రీకాకుళం సిటీ : చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

తెలుగు భాషా దినోత్సవం ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

నరసన్నపేట : గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం జ్ఞాన జ్యోతి స్కూల్‌లో గురువారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థుల వేషధారణ, తెలుగు భాషా దినోత్సవ రూపంలో ఉంచి తెలుగు భాష ఔన్యత్యాన్ని తెలుపుతూ చిత్రలేఖనం పోటీలూ నిర్వహించారు. విద్యార్థులకు తెలుగు భాష గొప్పదనాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ వెలమల భాస్కరరావు, బోర రామారావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి పాల్గొన్నారు.

ధ్రువపత్రాలను అందజేస్తున్న నాగరాజ్ పాత్రో

సదరం ధ్రువపత్రాల పంపిణీ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలోని లాలాపేట సచివాలయం పరిధి 16, 17 వార్డులకు చెందిన వికలాంగులకు పునఃపరిశీలించారు. ఈ మేరకు కొత్తగా జారీ అయిన సదరం ధ్రువపత్రాలను సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి బి.విల్సన్ ఆధ్వర్యాన ఆయా వార్డుల ఇన్‌ఛార్జిలు నాగరాజ్ పాత్రో, జన్నెల సంతోష్‌కుమార్‌లు గురువారం అందజేశారు. వికలాంగులకు న్యాయం చేసేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. నకిలీ లబ్ధిదారుల వల్ల నిజమైన లబ్ధిదారులు అన్యాయమైపోకుండా తగిన చర్యలు తీసుకుందన్నారు. ఏ లబ్ధిదారుడూ నిరాశ పడకుండా న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో 16వ వార్డు ప్రతినిధులు కోళ్ల శ్యాంసుందర్, బూత్ కన్వీనర్ గౌడో రవికుమార్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమంలో కృత్విక్ ఫౌండేషన్

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని లెప్రసీ కాలనీలో కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామానికి చెందిన పైడి ధరణి, జ్యోత్స్నరాణి కుమారుడు కార్తికేయ పుట్టినరోజును పురస్కరించుకొని సుమారు 50 మంది అనాధలు, వృద్ధులు, వికలాంగులకు అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి చిన్ను మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయాలన్నారు.కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి అనుబంధ కమిటీలకు అభినందనలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలోని కొత్తగా ఎన్నికైన అనుబంధ కమిటీ కార్యవర్గ సభ్యులకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అభినందించారు. ఈ మేరకు విప్ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి అశోక్‌ను గురువారం కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ చిత్త శుద్ధి తో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు పెద్దిన బాబ్జి, టిడిపి మండల అధ్యక్షులు లోపింటి పద్మనాభం, కార్యదర్శి దక్కత కామేశ్వరరావు, మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు, మెరుగు సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను పంపిణీ చేస్తున్న రెడ్డి శాంతి

సంక్షేమ పథకాల అమల్లో విఫలం

ప్రజాశక్తి- కొత్తూరు

కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలులో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని ఓంద్రుజోలలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వ వైఫల్యాలతో ముద్రించిన పోస్టర్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఎంపిటిసి పనము లక్ష్మీనారాయణ, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు నిమ్మగెడ్డ కృష్ణమూర్తి, మండల మాజీ కార్యదర్శి సంకు వరహాలలింగం, సచివాలయం మాజీ కన్వీనర్ శనపతి సత్యం, చిన్నంటి కృష్ణవేణి, మురళీధర్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉపకరణాల వితరణ

కోటబొమ్మాళి: సింహాద్రిపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జన్ని భారతి అమ్మగారి జ్ఞాపకార్థం రూ.10 వేలు విలువచేసే ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, స్విచ్ బోర్డ్ విద్యుత్ పరికరాలను పాఠశాలకు వితరణగా అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తాము పనిచేస్తున్న పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి పాఠశాలలను బలోపేతం చేయడం శుభపరిణామమని ప్రధానోపాధ్యాయులు గొండు నారాయణరావు తెలిపారు.

బహుమతులు అందిస్తున్న ఎంఇఒలు

క్విజ్ విజేత హరిపురం

కవిటి: మండలంలోని కమలాయిపుట్టుగలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో హరిపురం గీతం హైస్కూల్ విజేతగా నిలిచింది. సీరపు మోహనరావు, రామలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు సీరపు కృష్ణారావు-మీనా దంపతుల సహకారంతో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు 63 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో హరిపురం గీతం హైస్కూల్ ప్రథమ, జెడ్‌పిహెచ్ఎస్ హరిపురం ద్వితీయ, జడ్‌పిహెచ్ఎస్ బొరివంక తృతీయ బహుమతి సాధించాయి. కవిటి, ఇచ్ఛాపురం ఎంఇఒలు ధనంజయ మజ్జి, విశ్వనాథం విజేతలకు బహుమతులు అందించారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

నరసన్నపేట : మేజర్ పంచాయతీ పరిధిలోని బండి వీధి సిసి రోడ్డు పనులను సర్పంచ్ బూరల్లి శంకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో సిసి రోడ్డు నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధి నుంచి రూ.లక్షతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పాగోటి రాజారావు, వార్డు సభ్యులు చంద్రభూషణగుప్తా, సింహాచలం పాల్గొన్నారు.

లడ్డు @ రూ.22,500

కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగలోని మారేడు దుర్గా కమిటీ ఆధ్వర్యాన వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన లడ్డు వేలంలో గ్రామానికి చెందిన బార్ల ఢిల్లీ దంపతులు రూ.22,500లకు లడ్డూ దక్కించుకున్నారు. పెద్దలు బడ్డ అప్పారావు, పూడి భీమారావు, కొర్రాయి వాసుదేవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లడ్డుతో ఢిల్లీ దంపతులు

కేక్ కట్ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

మహిళల అభివృద్ధే ధ్యేయం

రణస్థలం రూరల్: మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న జికె కళ్యాణ మండపంలో స్త్రీశక్తి పథకం అందించిన సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నియోజకవర్గ మహిళలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంభన కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. మహిళా అభివృద్ధికి దోహదం చేసే విధంగా ప్రభుత్వం రూపొందించినదే 'స్త్రీశక్తి' పథకమని, సూపర్ సిక్స్ ఇప్పటికే ఐదు పథకాలను అమలు చేశామన్నారు. మహిళల సంక్షేమం కోసం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనేక పథకాలకు రూపకల్పన చేసిందన్నారు. ఆడపడుచుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని, ఆడపడుచుల ఆశీర్వాదం కూటమి ప్రభుత్వంపై ఉండాలని కోరారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్త్రీశక్తి విజయం పేరిట ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- పలాస

గిరిజన గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎంపిడిఒ వసంత కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదికర్మయోగి కార్యక్రమంపై గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో తర్లకోట, లొత్తూరు పంచాయతీలను ఆదికర్మయోగి కార్యక్రమానికి ప్రభుత్వాలు ఎంపిక చేశాయన్నారు. గిరిజన గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించాలన్నారు. గిరిజనులకు తాగునీరు అందుతుందా? విద్యా అందుబాటులో ఉందా? లేదా? పారిశుధ్యం పనులు చేపడుతున్నారా? లేదా? తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో గుర్తిస్తామన్నారు. అనంతరం ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు, ఎంఇఒ సిహెచ్.సత్యం, మాస్టర్ ట్రైనీలు యు.లత, శ్రీధర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ వసంత కుమార్

భారత నాట్యం చేస్తున్న విద్యార్థులు

అలరించిన నాట్య ప్రదర్శన

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని మధ్యపుట్టుగలో బుధవారం రాత్రి నాట్యమయమైంది. జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యాన నిర్వహించిన నాట్య ప్రదర్శన ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది. బి గ్రేడ్ ఆర్టిస్టులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం, జానపదాలు, ఒరియా, సంబల్పూరి కృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. 25 మంది విద్యార్థులు నాట్య గురువు శృతి పట్నాయక్ పర్యవేక్షణలో రంగప్రవేశం చేసి నభూతో నభవిష్యతి అన్నట్టుగా అద్భుత ప్రదర్శనలు కనబరిచారు. అనంతరం శ్రీనివాస యువజన సంఘం ఆధ్వర్యాన నాట్య గురువు శృతి పట్నాయక్, అకాడమీ స్థాపకులు చిన్నగురు స్వామిని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు.

పలుచోట్ల అన్నదానం

పలాస : మండలంలోని గరుడఖండిలో వినాయక మండపం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వందల సంఖ్యలో యాత్రికులు అన్నదానంలో పాల్గొన్నారు. పరిసరాల గ్రామాలకు చెందిన యాత్రికులు తరలివచ్చారు. ఆర్అండ్‌బి విశ్రాంత డిఇ సాసుమాన రామినాయుడు, సాసుమాన చంద్రమౌళి, ఉప్పాడ రమేష్, హేమ సుందర్, నారాయణరావు, నాయకరావు సీతారాం, నాని, మోహనరావు, ప్రసాదరావు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలోని గోరింట శ్రీలంకవీధిలో వినాయక చవితి మహోత్సవాల సందర్భంగా గురువారం రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పలాస : అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు తదితరులు

ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి- లావేరు

మండల కేంద్రం లావేరు పంచాయతీ కేశవరాయపురం గ్రామానికి చెందిన ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొరను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గురువారం పరామర్శించారు. ఇటీవల ఆయన ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోవడంతో జరిగిన ప్రమాదంలో చేయి విరిగిపోవడంతో చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎన్ఇఆర్ పరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసు కున్నారు. పరామర్శించిన వారిలో లావేరు, రణస్థలం, జి.సిగడాం మండలాల టిడిపి అధ్యక్షులు ముప్పిడి సురేష్, లంక శ్యామలరావు, కుమారాపు రవికుమార్, కోష్ట మాజీ సర్పంచ్ పిషిణి జగన్నాధం నాయుడు, ఆకుల రవికుమార్, మాజీ జెడ్‌పిటిసి ఎన్.త్రినాథ్, మాజీ సర్పంచ్ ఎం.శంకరరావు, లంకలపల్లి శ్రీనువాసరావు, ముక్కు ఆదినారాయణ, కూటమి నాయకులు ఉన్నారు.

తెలుగు రైతు అధ్యక్షునిగా రమణ

ప్రజాశక్తి- కవిటి

రమణ

టిడిపి అనుబంధ కమిటీల నియామకంలో భాగంగా మండల తెలుగు రైతు అధ్యక్షునిగా దుద్ది రమణ, కార్యదర్శిగా పండి రామారావు, బిసి సెల్ అధ్యక్షునిగా బొయిరి శెట్టి రమేష్, ప్రధాన కార్యదర్శిగా కగేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు తెలిపారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఆదేశాల మేరకు గురువారం కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు, ఎఎంసి చైర్మన్ మణిచంద్రప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షునిగా బాసుదేవ్ ప్రధాన్, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు బెందాళం రమేష్, సీపాన వెంకటరమణ, సంతోష్ కుమార్ పట్నాయక్, జెడ్ఆర్‌యు సి సి మెంబరు శ్రీనివాస్ రౌళో, బాసుదేవ్ రౌళో పాల్గొన్నారు.

సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

కళాకారునికి సన్మానం

వజ్రపుకొత్తూరు: రంగస్థల నటుడు కళాకారుడు బత్తిని తరిణయ్యను అక్కుపల్లి శివసాగరం తీరం నీలకంటేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మడ్డు నాగేశ్వరరావు, సభ్యులతో కలిసి గురువారం సన్మానించారు. 14 ఏళ్లుగా అభయ గణపతి ఆలయంతో పాటు నీలకంఠేశ్వర ఆలయానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రధాన అర్చకులు పువ్వల జోగారావు, రాపాక ధనరాజు, పాలతీర్థపు ఈశ్వరరావు, మడ్డు సుధీర్, లండ కోదండరావు పాల్గొన్నారు.

నేత్ర వైద్యశిబిరానికి స్పందన

ప్రజాశక్తి- రణస్థలం

నేత్రాల ఆరోగ్యానికి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కళ్యాణి కంటి ఆస్పత్రి పారామెడికల్ అప్తాలమిక్ ఆఫీసర్ ఎస్.కళ్యాణి అన్నారు. గురువారం కళ్యాణి కంటి ఆస్పత్రి ఆవరణలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 123 మంది హాజరుకాగా నేత్రపరీక్షలు నిర్వహించి 18 మందిని శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేసి శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ కంటి చూపు బలంగా ఉండాలంటే కంటికి అవసరమైన విటమిన్ ఎ, సి, ఇ, ఒమేగా-3 వంటి పోషకాలు ఉన్న ఆహారాలను రోజూ తీసుకోవాలన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
PRAJASAKTI 45 Years 1981-2025 ANNIVERSARY
ప్రత్యేక అనుబంధం
Advt. Feature
టెక్కలి డివిజన్
శుక్రవారం 29-8-2025
16 పేజీలు

అక్షరాక్షర దీక్షగా...

'ప్రజాశక్తి' 45 ఏళ్ల ప్రస్థానం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ప్రజాశక్తి

రైతు వెంటే భారత్

ప్రజాశక్తి నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 42వ వార్షికోత్సవం నిర్వహించుకుంటున్న సమయం. అక్షరాక్షర దీక్షగా, ఆశయాలే రక్షగా, నడచి వచ్చిన దారులు, గడిచిపోయిన రోజులు... ఈ సందర్భంలో కళ్లెదుట కదలాడతాయి. తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాల్లో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వార పత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది 81వ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడంలో, ప్రగతిశీల భావాలను వ్యాపింపజేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలకపాత్ర పోషించింది.

1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొకు, ఉప్పల వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు ఒరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్ - ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా!

1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. 1948లో ప్రభుత్వం ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. మళ్లీ ఆరేళ్లకు 1951లో వార పత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ల తర్వాత దినపత్రికగా మారినా, నాడు విశాలాంధ్ర కోసం సాగుతున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని పత్రికకు అదే పేరు పెట్టారు. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా, 1981 ఆగస్టు ఒకటో తేదీన దినపత్రికగా అవతరించింది.

మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని (మిగతా...2లో)

లోపలి పేజీల్లో...
సా...గుతున్న ఆఫ్‌షోర్ పనులు
పేరుకే జిల్లా కేంద్రాస్పత్రి
శిథిల వంతెనలతో భయం

శ్రీముఖలింగేశ్వర ఆలయం

శిల్ప సౌందర్యం శ్రీముఖలింగం సొంతం

దేశంలో ఎక్కడా లేని విధంగా రెండు ధ్వజస్తంభాలను కలిగి ఉన్న శ్రీకూర్మనాథ క్షేత్రం. దేశంలోనే ముఖాకృతి కలిగిన ఏకైక ఆలయం శ్రీముఖలింగం. ఈ ఆలయాల్లో కుడ్య చిత్రాలు, శిల్పకళా సౌందర్యాన్ని చూసి తీరాల్సిందే. శ్రీముఖలింగంలో ఆనాడే అత్యంత సూక్ష్మస్థాయిలో శిల్పాలను చెక్కిన తీరు మహాద్భుతం.



ప్రజాశక్తి - జలుమూరు

ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీముఖలింగం.. దక్షిణ కాశీగా పేరొందింది.. ఎక్కడైనా శివుడు లింగాకారంలో ఉంటాడు. ఈ క్షేత్రంలో మాత్రం ముఖం దాల్చి ఆవిర్భవించాడు. అందుకే ఈ క్షేత్రానికి శ్రీముఖలింగమని.. ఇక్కడ కొలువైన శివుడును ముఖలింగేశ్వరుడని పిలుస్తారు. కాశీలో లింగం, గంగలో స్నానం.. శ్రీశైలంలో శిఖరం, శ్రీముఖలింగంలో ముఖదర్శనం చేసుకుంటే మోక్షం సిద్ధిస్తుందని పురణాలు చెబుతున్నాయి. ఇక్కడ జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకు యాత్రికులు రాష్ట్ర నలుమూలలతో పాటు విదేశాల నుంచి కూడా వస్తారు. ఈ క్షేత్రం కాశీకి తుల్యమైనదిగా అభివర్ణిస్తున్నారు.

అత్యంత ప్రాచీన చరిత్ర ఈ క్షేత్రం సొంతం. ఇక్కడ సోమేశ్వరాలయం, భీమేశ్వరాలయం, మధుకేశ్వరాలయాలను క్రీస్తుశకం 573లో పూర్వగంగావంశానికి చెందిన హస్తివర్మ నిర్మించినట్లు చెప్తారు. మధుకేశ్వర, భీమేశ్వరాలయాలు తూర్పు చాళక్యుల వాస్తు శాస్త్రానికి నిదర్శనంగా నిలుస్తాయి. గోడలపై పుష్పాలు, లతలు, కుంభలతలు, ఆంధ్రుల, పల్లవ, చాళుక్య కాలానికి చెందినవి. ఆనాడే అత్యంత సూక్ష్మస్థాయిలోనే శిల్పాలను చెక్కిన తీరు మహాద్భుతం. మధుకేశ్వరాలయంలో లభించిన ప్రాచీన శాసనాలు వందకు పైగా ఉన్నాయి. అన్నీ నంది, నాగరిలిపికి చెందనవి. అనంతవర్మ చోడగాంగదేవుడు మధుకేశునికిచ్చినట్లు ఆ శాసనంలో ఉంది. శ్రీముఖలింగంలో మహాశివరాత్రి రోజున మూడు రోజుల పాటు యాత్ర నిర్వహిస్తారు.

ముక్కోణాకారంలో మూడు ఆలయాలు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీముఖలింగంలో మూడు ప్రధాన ఆలయాలతో పాటు ఎన్నో శివలింగాలు ఉన్నాయి. కోటికి ఒక్కటి తక్కువగా ఉండటం వల్ల కాశీగా పేరొందాల్సిన శ్రీముఖలింగం దక్షిణ కాశీగా మిగిలిపోయిందని ఆర్చకులు చెబుతున్నారు. మరీ ప్రధానంగా ఆలయ గర్భ గుడిలో ఉన్న గోలెంను ముట్టుకొని మనుస్సులో కోర్కెలు తల్చుకొని మొక్కితే ఆ.. న్యాయమైన కోర్కెలు తీరుతాయని శ్రీముఖలింగేశ్వర క్షేత్ర మహత్యంలో ఉంది. ప్రధాన ఆలయానికి తూర్పు దిక్కున ఉన్నది భీమేశ్వరాలయం. దక్షిణ దిశలో ఉన్నది సోమేశ్వరాలయం. ఆలయాల్లో కూడా సాధారణ రోజులుతో పాటు కార్తీక, శివరాత్రి పుణ్యదినాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే శ్రీముఖలింగేశ్వరునికి క్షేత్ర పాలకుడుగా విష్ణుమూర్తి వ్యవహరిస్తున్నట్లు చరిత్ర వివరిస్తోంది. కరకవలస గ్రామ సమీపాన రత్నగిరి కొండమీద కృష్ణార్జునులు ఉంటారు. అలాగే ఈ క్షేత్రాన్ని ఆశ్రయించి కోటి, జంబు, సోమ, సూర్య, పుష్కర, కుబేర, పిశాచవిమోచన, హంస, గయ, మాంకణ, చక్రపద్మసరోవర, విందు పక్షి యక్షిణి సంజీవవాది తీర్థాలు ఉన్నాయి. ఆలయం మొత్తం ఇండో-అర్బన్ శిల్ప కళతో ఎరుపు రాతితో చెక్కడం విశేషం.

కట్టిపడేస్తున్న శిలా సౌందర్యం

శ్రీముఖలింగేశ్వర ఆలయ గోడలపై ఉన్న శిల్పసౌందర్యం యాత్రికులు, పర్యాటకులకు అచ్చెరువొందిస్తున్నాయి. ఈ ఆలయం 6వ శతాబ్దంలో నిర్మించబడిందని ఆర్కిలాజికల్ డిపార్టుమెంట్ వారు చెబుతున్నారు. ఈ ఆలయాన్ని చోళ రాజైన చోళ గంగ అనంతవర్మ చక్రవర్తి నిర్మించినట్లు శిలాశాసనాలు చెబుతున్నాయి. ఆలయంలో ఉన్నటువంటి శిలాశాసనాలు పాళీ భాషలో ఉన్నాయి.

అక్షరాక్షర దీక్షగా...

(మొదటిపేజీ తరువాయి)

ఆవిష్కరించడం ఇంకా కళ్లెదుదట కదలాడుతున్నట్టుంది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని అనేవారు. ఆ సందేహాలను పటాపంచలు చేస్తూ, అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది, నడుస్తోంది. అంకితభావం గల నాయకత్వం, పాత్రికేయులు, సిబ్బంది, కార్మికులు, ఉద్యమాభిమానులు, పత్రిక శ్రేయోభిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి.

ఒకప్పుడు వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనే వారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా, చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా, స్టీమ్‌లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో విశ్వసనీయత, స్వతంత్రత, నిష్పాక్షికతకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తోంది ప్రజాశక్తి వంటి పత్రికలే. అందుకే ప్రజలు వీటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురానూ ఈ సవాళ్లు తీవ్రమవుతాయే గానీ తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా ఉంది.

కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామికవాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతోంది. సుప్రీంకోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని ఉన్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాల పరీక్షకు నిలిచిన ప్రజాశక్తిని పటిష్టం చేసుకోవడం, మరింత విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఆలోచనాపరులు ఎవరైనా పాలకపక్ష మీడియా పోకడలకే కొట్టుకుపోవడం కాక ప్రత్యామ్నాయ, ప్రజాస్వామిక సమాచార స్రవంతిగా... ఆశయాలకు ఆలవాలంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తిని తమదిగా భావించాలి. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలను దాటి ముందుకు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది.

ఆక్రమణల చెరలో చెరువులు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

కోటబొమ్మాళి మండలం పరిధిలో మొత్తం 323 చెరువులు ఉన్నాయి. కొన్ని చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. ఆక్రమణలు తొలగిస్తే మండలం సస్యశ్యామలమవుతుంది. బందల కింద 9,580 ఎకరాల్లో భూమి సాగవుతున్నట్లు రికార్డులు తెలుపుతున్నాయి. అయితే ఇది జిరాయితీ. ఇది కాక ఇమామ్ భూములు పరిధిలో మరో రెండు వందలపైగా చెరువులు, బందరు ఉన్నాయి. అయితే అవి ప్రభుత్వ రికార్డుల్లోకి చేరలేదు. ఇనాం భూములు రద్దయినా ఆ భూములు, ఆ చెరువులు రెవెన్యూ రికార్డుల్లోకి చేరకపోయినా ఆ భూములకు మాత్రం సాగుదారుడు నుంచి సిస్తు వసూలు మాత్రం చేస్తున్నారు. అయితే ఇనాం భూములకు పాస పుస్తకాలు సాగుదారునికి చాలా మందికి ఇప్పటివరకు అందజేయలేదు. కాకాగా, మండలంలో మొత్తం చెరువులు ఎంతో కొంత ఆక్రమణలకు గురికాగా, చాలావరకు బందలు చిన్నచిన్న నీటి కుంటలు నామరూపాలు లేకుండాపోయాయి. పైగా వాటి స్వరూపం స్వభావమే మారిపోయింది. ఈ చెరువులో బందలు, పెత్తందారుల కబంధాల హస్తాల్లో ఉండటం వల్ల వారి దాన బలం. అధికార బలం ఉండడంతో ఆక్రమణలు తొలగించడానికి ఎవరూ సాహసించడం లేదు.

కోటబొమ్మాళి పెద్ద చెరువు

చెరువుల విస్తీర్ణం

కోటబొమ్మాళి గ్రామం పరిధిలో 27.02 ఎకరాల విస్తీర్ణం గల అనంత చెరువు, 15.50 ఎకరాల విస్తీర్ణం గల దీనకర్ర చెరువు, 25 పాయింట్ ఎనిమిది ఎకరాల విస్తీర్ణం గల జగ్గుబంద, 26.96 ఎకరాల మదిమంద, 28.30 ఎకరాల విస్తీర్ణం గల తాడబంద, 12.90 ఎకరాల విస్తీర్ణం గల కుమ్మరి పూను, 24 పాయింట్ 80 ఎకరాల విస్తీర్ణం గల రఘు చెరువు, 13.54 ఎకరాల విస్తీర్ణం గల కృష్ణసాగరం, 23.18 ఎకరాల విస్తీర్ణం గల తెడ్డు చెరువు, 9.82 ఎకరాల విస్తీర్ణం గల దాసుడు చెరువు, 13.54 ఎకరాల విస్తీర్ణం గల కృష్ణసాగరం, 53.70 ఎకరాల విస్తీర్ణం గల నేరెళ్ల చెరువు, 38.87 ఎకరాల ధర్మసాగరం 18.10 ఎకరాల విస్తీర్ణం గల హరి చెరువు, 96.58 ఎకరాల విస్తీర్ణం గల లక్ష్మణ చెరువు, 23.97 ఎకరాల విస్తీర్ణం గల పెద్ద చెరువు రికార్డుల్లో ఉన్నాయి. అలాగే నారాయణవలస పరిధిలో 22 ఎకరాల రామన్న చెరువు, 79.3 ఎకరాల విస్తీరంగాల బురియనాయుడు చెరువు, 38.87 ఎకరాల విస్తీర్ణం గల సరఫన చెరువు, 37.43 ఎకరాల విస్తీర్ణం గల తుమ్మబాయి చెరువు రికార్డుల్లో ఉన్నాయి.

బోరుమద్దిపాలెం పరిధిలో...

బోరుమద్దిపాలెం పరిధిలో 54.93 ఎకరాలు విస్తీర్ణం గల పెద్ద చెరువు, 40 ఎకరాల విస్తీర్ణం గల గుడ్డు వెంకన్న చెరువు, 16.28 ఎకరాల విస్తీర్ణం గల వేపబంద చెరువు, 38.92 ఎకరాల విస్తీర్ణం గల రామసాగరం రికార్డుల్లో ఉన్నాయి. చవితిపేట గ్రామ పరిధిలో 16.25 ఎకరాల విస్తీర్ణం గల గొల్లవాని చెరువు, పట్టాచిరుచిట్టేవలస గ్రామ పరిధిలో 31.93 ఎకరాల వెంకట చెరువు, 13.72 ఎకరాల దవళవాని చెరువు, 11.86 ఎకరాల విస్తీర్ణం గల బుచ్చమ్మ బంద, 18.73 ఎకరాల విస్తీర్ణం గల మామిడి చెరువు, 95 సెంట్లు 5.21 ఎకరాల విస్తీర్ణం గల ఇనామ్ చెరువు, 17.7 ఎకరాల విస్తీర్ణం గల మర్రిబంద, 24.30 ఎకరాలు విస్తీర్ణం అయ్యప్ప చెరువు, 9.58 ఎకరాల విస్తీర్ణం గల మోదు కర్ర చెరువు, 12 ఎకరాల విస్తీర్ణం గల మింగు భవన చెరువు, 36.76 ఎకరాల విస్తీర్ణం గల రామన్న చెరువు, 42.5 ఎకరాల తులసి కర్ర చెరువు, 17.9 ఎకరాల విస్తీర్ణం గల పాపుడు చెరువు రికార్డులో ఉన్నాయి. గంగారం పరిధిలో 68.83 ఎకరాల చింతవరం, 84.44 ఎకరాల విస్తీర్ణం గల కొత్తచెరువు, 38.19 ఎకరాల రాముడు కర్ర చెరువు, 406.47 ఎకరాల సర్వే నంబరు 84లో ఉన్న చెరువు 38.27 ఎకరాలు విస్తీర్ణం గల కొండగడ్డ పూను రికార్డుల్లో ఉన్నాయి. జర్జాంగి పరిధిలో 113.17 ఎకరాల మినపల చెరువు, 52.74 ఎకరాల తమన్న చెరువు, 19.98 ఎకరాల సంగమయ్య చెరువు, 83 ఎకరాలు విస్తీర్ణ గల పావురమంద చెరువు రికార్డుల్లో ఉన్నాయి. కస్తూరిపాడు పరిధిలో 100.18 ఎకరాల అడవి పూను చెరువు, 49.92 ఎకరాల విస్తీర్ణం గల పుట్టి బంధ చెరువు, 23.76 ఎకరాల విస్తీర్ణం గల అప్పుడు బంద, 12.55 ఎకరాలు విస్తీర్ణం గల లక్ష్మీసాగరం 15.5 ఎకరాల విస్తీర్ణం గల రామసాగరం, 2.75 ఎకరాల విస్తీర్ణం గల ఆదినారాయణ, 100.99 ఎకరాల పాలవానిబంద రికార్డుల్లో ఉన్నాయి. కొత్తపేట గ్రామ పరిధిలో 93.93 ఎకరాల గూడెం చెరువు, 27 ఎకరాల విస్తీర్ణం గల పెద్ద అలిసిపేట చెరువు, 3.9 ఎకరాల విస్తీర్ణం గల పెద్దబంద రికార్డులో ఉన్నాయి.

మహాసాహేపేట పరిధిలో...

మహాసాహేపేట గ్రామం పరిధిలో 80.73 ఎకరాల విస్తీర్ణం గల పెద్ద చెరువు, 23.75 ఎకరాల ఎర్ర చెరువు, 98.96 ఎకరాల రామసాగరం రికార్డుల్లో ఉన్నాయి. అలాగే నిమ్మాడ పరిధిలో 6.22 ఎకరాల ధర్మాన చెరువు, 32.98 ఎకరాల కొత్తచెరువు, 16.42 ఎకరాల విస్తీర్ణం గల కింద 34.67 ఎకరాల విస్తీర్ణం గల పాత చెరువు, 14.74 ఎకరాలు విస్తీర్ణం గల శంకర్ చెరువు, 7.98 ఎకరాల విస్తీర్ణం గల గడ్డివాని చెరువు రికార్డుల్లో ఉన్నాయి. పట్టపురం పరిధిలో 6.50 ఎకరాల విస్తీర్ణం గల బ్రహ్మన్న చెరువు, 40.30 ఎకరాల లొట్టి, వంద 56.8 ఎకరాల విస్తీర్ణం గల పున్నా చెరువు, 21. 44 ఎకరాల విస్తీర్ణం గల కొత్తచెరువు రికార్డుల్లో ఉన్నాయి. రేగులపాడు గ్రామ పంచాయతీ పరిధిలో 79.19 ఎకరాల వెంకట సాగరం, 72.28 ఎకరాలు విస్తీర్ణం గల సీత సాగరం, 23.69 ఎకరాలు గల చంద్రయ్య చెరువు, 38.87 ఎకరాల విస్తీర్ణం గల పల్లివానిపేట, చెరువు 409.60 ఎకరాల విస్తీర్ణం గల చర్మసాగరం, 66.7 ఎకరాలు విస్తీర్ణం గల వ్యాధులు కర్ర చెరువు, 34.98 ఎకరాలు విస్తీర్ణం గల వేపకార చెరువు 68.66 ఎకరాల విస్తీర్ణం గల ములిసావేదుల కర్ర చెరువు రికార్డుల్లో నమోదై ఉన్నాయి.

సా...గుతున్న 'ఆఫ్‌షోర్' పనులు

- ఎన్నికల ప్రచారంలో బ్రహ్మాస్త్రంగా మారిన వైనం
- ప్రస్తుత పాలకులపైనే ఆశలు

ఆఫ్‌షోర్ ప్రధాన కాలువ

ప్రజాశక్తి- నందిగాం

నందిగాం, మెళియాపుట్టి, పలాస, వజ్రపుకొత్తూరు మండలాలలోనే 2,460 ఎకరాలకు సాగునీరు, కాశీబుగ్గ-పలాస జంట పట్టణాలతో పాటు మరో 30 గ్రామాలకు తాగునీరు అందించే బృహత్తర పథకం ఆఫ్‌షోర్ జలాశయం. దీని నిర్మాణానికి 2008లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, అప్పటి టెక్కలి ఎమ్మెల్యే హనుమంతు అప్పయ్యదొర కృషితో పలాస మండలం రేగులపాడు వద్ద శంకుస్థాపన చేశారు. అప్పట్లో రూ.127 కోట్లతో ప్రారంభించిన ప్రాజెక్టు మధ్యలో నిలిచిపోయింది. 2019 జూన్ నాటికి ఆఫ్‌షోర్ పనులు పూర్తిచేసే సాగునీరు అందిస్తామని అప్పటి మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. నిర్మాణ అంచనా వ్యయం రూ.460 కోట్లకు పెరిగింది. పనులు మాత్రం పూర్తి కాలేదు. అనంతరం అధికారంలో వచ్చిన వైసిపి ప్రభుత్వం పనులు పూర్తి చేసేందుకు రూ.855 కోట్లు కేటాయించారు. కానీ, రూ.300 కోట్లు మాత్రమే నిధులు విడుదలైనట్లు అధికారులు పేర్కొన్నారు. నిర్వాసిత గ్రామాల ప్రజలకు కుడి కాలువకు భూములు ఇచ్చిన వారికి ఈ నిధులతో పరిహారం అందించారు. కుడి కాలువ మధుమ పనులు కరకట్ట నిర్మాణం పూర్తి చేశారు. అయితే వైసిపి పాలనలో నామమాత్రంగానే పనులు చేపట్టారు. దీంతో కూటమి ప్రభుత్వంపై అన్నదాతల ఆశలు పెట్టుకున్నారు. మండలంలోని శారదాపురం, చిన్న గురువూరు గ్రామాల ప్రజలను నిర్వాసితులను చేశారు. అయితే 17 ఏళ్ల కావస్తున్నా ఆఫ్‌షోర్ పనులు నత్తనడకన సాగుతూనే ఉన్నాయి. గతేడాది టిడిపి అధికారం చేపట్టిన తర్వాత రూ.20,020 కోట్లు నిధులు కేటాయించి పనులు చేపడుతున్నారు.

ఇప్పుడు ఆ పనులు వేగవంతమవుతున్నాయి. కుడి కాలువ ఇప్పటివరకు ఐదు కిలోమీటర్ల మేర పూర్తయింది. పనులు చకచకా సాగుతున్నాయి. నందిగాం, పలాస, వజ్రపుకొత్తూరు, మెళియాపుట్టి మండలాల్లోని 246 ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాయనున్నారు. కాశీబుగ్గ-పలాస జంట పట్టణాల ప్రజలకు తాగునీరు అందించాలని ఉద్దేశంతో ఈ రిజర్వాయరు పనులు చేపడుతున్నారు. రిజర్వాయరు నిర్మాణానికి 1584 ఎకరాల విస్తీర్ణంలో పనులు చేసేందుకు చర్యలు చేపట్టారు. పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకపోవడం నిర్వాసితులకు పరిహారం, పునరావాసం పూర్తిస్థాయిలో కల్పించకపోవడం తదితర కారణాలతో గడిచిన 17 ఏళ్లలో 60 శాతం పనులు పూర్తయింది. 2024లో అధికారం చేపట్టిన తర్వాత మరో 20 శాతం పనుల వరకు పూర్తి చేశారు. మిగిలిన పనులు పూర్తి కావాలంటే మరో రెండేళ్ల పట్టే అవకాశం ఉందని దిమ్మిడిజ్వాల, అన్నాపురం, దీనబంధు గ్రామాల రైతులు చెబుతున్నారు. రూ.127 కోట్ల వ్యయంతో జలాశయ పనులు ప్రారంభించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిధులు విడుదల కాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందముగా తయారైంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2008 నుంచి 14 వరకు ఆరేళ్ల కాలంలో 12 శాతం మాత్రమే పనులు చేపట్టారు. 2014 ఎన్నికల సమయంలో ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని టిడిపి నాయకులు హామీ ఇచ్చారు. 2015 వరకు ఎటువంటి నిధులు విడుదల కాలేదు 2017లో పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ గడ్డం దీక్ష చేపట్టడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. దీంతో రూ.466 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో 2018 జూన్ నాటికి ఆఫ్‌షోర్ రిజర్వాయరు పనులు పూర్తిచేసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందేలా కృషి చేస్తామని ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన అప్పటి జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర అధికారులకు ఆదేశించారు. ఇప్పటివరకు 80 శాతం మాత్రమే పనులు చేపట్టారు. టిడిపి ఐదేళ్లలో 39 శాతం ఈ ఏడాదిన్నర కాలంలో మరో 20 శాతం పనులు సాగాయి. ఆఫ్‌షోర్ రిజర్వాయరు పనులు టిడిపి ప్రభుత్వ హయాంలోనైనా పూర్తవుతాయో? లేదో? అన్ని ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గతంలో కేటాయించడం నిధులు ఎందుకు సరిపోవని, ప్రస్తుత ధరకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం రూ.553 కోట్లు అంచనా వేసి నివేదించినట్లు తెలుస్తోంది. ఈ పనులన్నీ పూర్తి చేసి మహేంద్రతనయా నుంచి కాలువ నిర్మించాల్సి ఉంది. ప్రధాన కాలువలో కల్వర్టులు నిర్మాణానికి ఇంక ఊసే లేదు. ప్రస్తుతం పిల్ల కాలువ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరులో పలాస మండలంలోని రేగులపాడు, మెళియాపుట్టి మండలంలోని దాసుపురం, చీపురుపల్లి, నందిగామ మండలంలోని శారదాపురం, చిన్నగురువూరు గ్రామాలు ముంపునకు గురకానున్నాయి. అధికారులు ఆయా గ్రామాలను నిర్వాసిత గ్రామాలుగా గుర్తించి 1150 ఇళ్లను ఖాళీ చేయించారు. నిర్వాసితు గ్రామాల ప్రజలకు పలాస మండలం కోసంగిపురం కూడలి వద్ద, టెక్కలి పట్టణ వద్ద కమలాపురం, దాసుపురం ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించారు. గత ఐదేళ్లలో వైసిపి పాలనలో కేవలం ఆఫ్‌షోర్ నుంచి కుడి ప్రధాన కాలువకు మదుము నిర్మించారు. కిలో మీటర్ మేర పిల్ల కాలువ పనులను మాత్రమే చేపట్టారు. ప్రస్తుతం ఆ పనులు సాగుతుండటంతో రైతులను ఆశలు చిగురిస్తున్నాయి. వచ్చే ఏడాదైనా ఆఫ్‌షోర్ పనులు పూర్తిచేస్తే మండలంలోని కొండల ప్రాంతమైన కాపు తెంబూరు, పెద్దలవలపల్లి, కంచివూరు, కామధేనువు, కృష్ణరాయపురం, దిమ్మిడిజ్వాల, దీనబందిపురం, అన్నాపురం, కల్లాడ తదితర గ్రామాలకు సాగునీరు అందుతుంది. కరువు కోరల నుంచి బయటపడచ్చని ఆయా గ్రామాల రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఆఫ్‌షోర్ నిర్మాణం పూర్తి చేసి నందిగాం మండలాన్ని కరువు రహిత మండలంగా చూడాలని రైతులు కోరుచున్నారు.

నిర్మిస్తున్న కాలువ తూము

రేగులపాడు వద్ద శంకుస్థాపన చేసిన స్థూపం

పేరుకే జిల్లా ఆస్పత్రి

- 200 పడకలకు నోచుకోని వైనం
- వంద పడకలతోనే సరి

టెక్కలి జిల్లా కేంద్రాస్పత్రి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిన టెక్కలి నియోజకవర్గ కేంద్రానికి జిల్లా ఆస్పత్రి అవసరమని వేరే ప్రాంతానికి తరలిపోయిన ఆస్పత్రిని టెక్కలిలో నెలకొల్పడానికి అప్పటి టిడిపి ప్రభుత్వంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు 200 పడకల ఆస్పత్రికి నిధులు మంజూరు చేశారు. 2019 ఎన్నికలకు ముందు ఆస్పత్రి భవనాలను ప్రారంభించారు. వసతులు లేకపోవడంతో ఆస్పత్రిని తరలించలేదు. 2019 అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కొన్ని వసతులు కల్పించి ఆస్పత్రిని తరలించారు. అయితే ఆటువంటి జిల్లా ఆస్పత్రి ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురైంది. పేరుకే 200 పడకల ఆస్పత్రి సరిపడా మంచాలు వేయడానికి భవనాలు లేవు. మరొక వంద పడకలు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉంది. రోగులకు అవసరమైన మందులు అందుబాటులో లేవని ఆస్పత్రి సిబ్బంది బహిరంగంగా తెలియజేస్తున్నారు. వైద్యం కోసం వచ్చిన రోగులు ఆరుబయట పడుకున్నా... పట్టించుకునే నాథుడే కరువయ్యారని స్థానికులు చెబుతున్నారు. తడిపితేనే స్కానింగ్, చేస్తామంటూ సిబ్బంది తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పిల్లల వార్డుల్లో ఫ్యాన్లు మరమ్మతులకు గురైనా పట్టించుకునే నాథుడు లేదు. టెక్కలి జిల్లా ఆస్పత్రిలో అంతులేని నిర్లక్ష్యంతో రోగులు కొట్టిమిట్టాడుతున్నారని ఆరోపణలు వెల్లువిరుస్తున్నాయి. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సొంత నియోజకవర్గంలో ప్రజలకు కనీస వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొంది. జిల్లా ఆస్పత్రిలో కనీసం మంచాలు కూడా సక్రమంగా లేకపోవడం బాధాకరం. ఏ రోజుకారోజు బెడ్‌షీటి మార్చాలని నిబంధనలు ఉన్నా... ఇక్కడ అవేవీ కానరావడం లేదు. శుభ్రంగా ఉంచాల్సిన చిన్నపిల్లల వార్డుల్లో పరిశుభ్రత కానరాదు. బెడ్ షీట్లు కూడా లేని పరిస్థితి. రోగులు బెడ్‌షీట్లు అడిగితే ఆస్పత్రి సిబ్బంది కసురుకోవడంతో రోగులు ఇంటి వద్ద నుంచి తెచ్చుకున్న దుప్పట్లు మంచాలపై పర్చుకుంటున్నామని చెబుతున్నారు. అంతేకాకుండా ఆయా వార్డులు గోడలపై ఖాళీ మందు సీసాలు దర్శనమిస్తుండడం ఆస్పత్రి సూపరింటెండెంట్ నిర్లక్ష్యానికి ఉదాహరణగా చెప్పవచ్చు. గతంలో వేరే ప్రాంతానికి పోయిన జిల్లా ఆస్పత్రిని టెక్కలి తీసుకువచ్చిన ఘనత పొందిన మంత్రి ప్రత్యేక దృష్టి సారించి మరొక వంద పడకలు నిర్మాణం భవనాలకు నిధులు మంజూరు చేసి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఆస్పత్రి సలహా సమావేశాలు నిర్వహించి డాక్టర్లు హెచ్చరించిన షరామాములుగానే వదిలేస్తున్నారు. ఆస్పత్రిలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేసినా ఇప్పటికీ తెరవకపోవడం విశేషం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
పదునైన పదాలతో నిరంతరం
ప్రజల పక్షాన వార్తలు రాస్తూ...
అంచెలంచెలుగా ఎదుగుతూ...
44వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న
'ప్రజాశక్తి' దినపత్రికకు శుభాకాంక్షలు
లోతుగెడ్డ తులసీ వరప్రసాద్
మండల పరిషత్ ఉపాధ్యక్షులు,
టి.డి.పి. సీనియర్ నాయకులు,
కొత్తూరు.
పాతపట్నం నియోజకవర్గం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'
అనే నినాదంతో ప్రజల సమస్యలపై
నిరంతరం పోరాడుతున్న
ప్రజాశక్తి దినపత్రికు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మీ.... శ్రేయోభిలాషి
టెక్కలి.

ప్రజాశక్తి
45వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో
ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న
ప్రజాశక్తి దినపత్రికు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మీ.... శ్రేయోభిలాషి
శ్రీధర్


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం...
ప్రతి పదం ప్రజా హితం...
ప్రతి నిత్యం ప్రజా సంక్షేమం కోసం...
అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బి. రాజగోపాల్
A.D.A
కొత్తూరు మండలం.
మరియు సిబ్బంది వ్యవసాయశాఖ
కొత్తూరు మండలం
ఎన్. స్వర్ణలత
A.O.
కొత్తూరు మండలం.

45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తూ...
దినదిన అభివృద్ధి చెందుతున్న
'ప్రజాశక్తి'కు 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
పి.ఉమారాణి, ఎ.పి.ఎం, వెలుగు
మరియు సిబ్బంది, టెక్కలి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం సాగిస్తూ..
ప్రతి అక్షరం - ప్రజల పక్షంగా దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రభుత్వ జూనియర్ కళాశాల
A.P.E.W.I.D.C, ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది
టెక్కలి, శ్రీకాకుళం జిల్లా.

45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ కొత్తమ్మతల్లి దేవస్థానం
కోటబొమ్మాళి గ్రామం
తేది 23-09-2025 మంగళవారం
నుండి 25-09-2025 గురువారం వరకు.
జాతర ఉత్సవాలు
ప్రారంభం కావున భక్తులు
అధిక సంఖ్యలో దర్శించుకోని
తీర్థప్రసాదంలు
స్వీకరించవలసిందిగాప్రార్థిస్తున్నాము.
అందరూ
ఆహ్వానితులే
వాకచర్ల రాధాక్రిష్ణ
EO కొత్తమ్మతల్లి దేవాలయం.
ఆహ్వానించువారు : కొత్తమ్మతల్లి ఆలయ కమిటీ
మెంబర్లు, గ్రామ పురజనులు, భక్తులు

mlrneduso@gmail.com
ముద్దాడ లక్ష్మిరఘుపతినాయుడు ఎడ్యుకేషనల్ సొసైటీ
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
M.L.R. నాయుడు డిగ్రీ కాలేజ్
డా॥ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఎచ్చెర్ల అనుబంధం
ఫోన్: 08942-277345
గ్రూపులు : B.SC HONOURS :
Computer Science, Physics,
Diary & Animal husbandry, Industrial Chemistry
B.A HONOURS : Special Telugu,
Tourism & Travel Management
B.COM HONOURS :
Computer Applications
M.L.R. నాయుడు జూనియర్ కాలేజ్
బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యేకేషన్ ఆంధ్రప్రదేశ్ అనుబంధం
గ్రూపులు :
M.P.C.,
Bi.PC., M.E.C.,
CEC, HEC
M.L.R. నాయుడు దూరవిద్యా కేంద్రం
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ
ఆర్.టి.సి. కాంప్లెక్స్ దగ్గర,
నరసన్నపేట, శ్రీకాకుళం.
సెల్ : 7981070300
కరస్పాండెంట్/సెక్రటరీ
Ln.Dr ముద్దాడ బాలభూపాలనాయుడు
Cell: 9966695649

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం ప్రజల పక్షం" అనే నినాదంతో ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న 'ప్రజాశక్తి'కి, సిబ్బందికి, విలేకర్లకు శుభాకాంక్షలు
పూతి రమణ
టి.డి.పి పార్లమెంట్ నియోజకవర్గ, కార్యదర్శి, శ్రీశయన రాష్ట్ర డైరెక్టర్, యారబాడు నరసన్నపేట.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి, చక్రవర్తి

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45 Anniversary
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
పి. శ్రీకాంత్ వర్మ
వ్యవసాయాధికారి, నందిగాం మండలం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు ...
హృదయపూర్వక ధన్యవాదములు
మామీద... మా సంస్థ మీద ఎంతో నమ్మకంతో, అభిమానంతో మీ బిడ్డలను పద్మావతి విద్యాసంస్థలలో ఇంటర్ మరియు డిగ్రీ కోర్సుల్లో చేర్పించినందుకు తల్లిదండ్రులందరికీ మా హృదయపూర్వక ధన్యవాదములు. మీ విశ్వాసానికి తగినట్లుగా విద్యార్థులను బహుముఖంగా తీర్చిదిద్దుతామని మనవి చేస్తున్నాం.
విశిష్టతలు:
- పోటీ పరీక్షల సాధనకు తగిన శిక్షణ
- ఉద్యోగాలు సాధించడమే కాకుండా భవిష్యతలో రాణించేలా వ్యక్తిత్వ నిర్మాణం
- పరిశ్రమలకు అవసరమయ్యే నైపుణ్యాల కోసం పరిశ్రమలతో అనుసంధానం.
పద్మావతి
జూనియర్ & డిగ్రీ కళాశాల
నరసన్నపేట, శ్రీకాకుళం జిల్లా Cell: 9393929359

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45TH ANNIVERSARY
ప్రజాశక్తి
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి
నరసన్నపేట

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అంటూ ప్రజల సమస్యలను పత్రికా ముఖంగా తెలియజేస్తూ... నేడు 45వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా ఇవే మా హార్దిక శుభాకాంక్షలు...
ఎస్. రమణమూర్తి ఎస్. ప్రవీణ్
శ్రీ వెంకటేశ్వర టింబర్ డిపో
నరేంద్రపురం, నందిగాం మండలం.

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
యన్. శ్రీనివాసరావు
మండల వ్యవసాయ అధికారి, టెక్కలి.

ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మీ శ్రేయోభిలాషి
కోటబొమ్మాళి, కొత్తపల్లి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అనే నినాదంతో ప్రజాశక్తి పాఠకుల మనస్సులో సుస్థిరస్థానం పొందుతూ 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంగా ప్రజాశక్తి కి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
వి.శంకరరావు, డిప్యూటీ తహశీల్దార్
ఆర్. రామరావు
పి. సోమేశ్వరరావు
తహశీల్దార్, నందిగాం మండలం.
మరియు రెవిన్యూ సిబ్బంది

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు
జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం.
శ్రీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గారు
సంయుక్త కలెక్టర్, శ్రీకాకుళం
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ కృష్ణమూర్తి గారు,
ఆర్.డి.ఓ, టెక్కలి
మండల తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, టెక్కలి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45TH ANNIVERSARY
ప్రజాశక్తి
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
అన్నదాత సుఖీభవ
శ్రేయోభిలాషి
నరసన్నపేట

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో - అభ్యుదయ భావాలతో సామాజిక చైతన్యాన్ని రగిలిస్తూ.. ప్రతి అక్షరం - ప్రజల పక్షం నినాదంతో ముందుకు వెళ్తున్న ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఇ. నర్సింహకుమార్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, APEPDCL, టెక్కలి
మరియు సిబ్బంది

శరవేగంగా మూలపేట పోర్టు నిర్మాణం

57 శాతం మొదటి దశ నిర్మాణ పనులు పూర్తి

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

శ్రీకాకుళం జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటివరకు రూ.1,453 కోట్ల వ్యయంతో 57 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు మొదటి దశను 2026 డిసెంబరు నాటికి పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రూ.4,300 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న ఈ పోర్టులో ఫస్ట్ ఫేజ్‌లోనే 4 బెర్తులు (మూడు జనరల్ కార్గో, ఒక కోల్ బెర్త్) ఏర్పాటు కానున్నాయి. వీటి ద్వారా సంవత్సరానికి 23.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో కార్గో నిర్వహణ సాగించేందుకు ప్రణాళికాబద్ధంగా పనులు జరుగుతున్నాయి.



నిర్మాణంలో ఉన్న మూలపేట పోర్టు

రహదారి అనుసంధానం

సరుకు రవాణా కోసం పోర్టు నుంచి ప్రధాన జాతీయ రహదారి, రైల్వే లైన్‌లకు కనెక్టివిటీ అవసరం ఉంది. దీని కొరకు మూలపేట నుంచి నౌపడ మీదుగా టెక్కలి వరకు నాలుగు లైన్ల రోడ్డు, దండుగోపాలపురం వరకు రైల్వే లింక్‌లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. పోర్టును భీమిలి వరకు కలుపుతూ, భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానం కల్పించే ఆరు వరుసలతో రూ.83,500 కోట్లతో 200 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ తీర రహదారికి కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక అనుమతి ఇచ్చింది. ఈ రహదారి పూర్తయిన తర్వాత మౌలిక వసతుల పరంగా పోర్టు మరింత చురుకైన కేంద్రంగా మారనుంది.

నిర్మాణ పనులు వేగవంతం

ఇప్పటికే పోర్టు నిర్మాణంలో కీలకమైన బ్రేక్ వాటర్ (సముద్రపు అలలు నేరుగా తాకకుండా ఏర్పాటు చేసే రక్షణ గోడ) చివరి దశ నిర్మాణం అవుతుంది. దిగుమతులకు ఉపయోగించే ఒక బెర్త్ ఇప్పటికే పూర్తి కాగా, మరో రెండు బెర్తుల నిర్మాణం జరుగుతోంది. నౌకలు వచ్చేందుకు, నిలిచేందుకు డ్రెజ్జింగ్ పనులు నిరంతరం జరుగుతున్నాయి. నౌకల నుంచి సరుకు దిగడానికి లోడ్ చేయడానికి అవసరమయ్యే క్రేన్లు, హ్యాండ్లింగ్ క్రేన్లు ఏర్పాటు చేస్తున్నారు. కీలకమైన పోర్టు నిర్వహణ, కస్టమ్స్, సెక్యూరిటీ, కంట్రోల్ రూమ్ వంటి అన్ని కార్యాలయాల నిర్మాణానికి ప్రణాళిక ప్రకారం ఎర్త్ ఫిల్లింగ్ పనులు జరుగుతున్నాయి. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో నుంచి మొత్తం పోర్టు నిర్మాణ పనుల పర్యవేక్షణ జరుగుతుంది.

నౌకలకు ఇంధనం, తాగునీరు అందించే ఫ్యూయల్ వ్యవస్థలు, లైట్హౌస్, రాడార్, మానిటరింగ్ సిస్టమ్స్, పోర్టు భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంది. ఉద్యోగులు, నిర్వాసితులకు రీసెటిల్‌మెంట్ కాలనీలు, నీరు, విద్యుత్, తదితర పారిశ్రామిక అవసరాల కోసం యుటిలిటీలు నిర్మించాల్సి ఉందని అధికారులు తెలిపారు. అలాగే దిగుమతి, ఎగుమతి సరుకును నిల్వ చేసే గోదాములు నిర్మాణం. బల్క్ కార్గో, కంటైనర్ యార్డులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాల్సి ఉంది.

పారిశ్రామిక పెట్టుబడులకు ఆకర్షణ

మూలపేట పోర్టు పరిసర ప్రాంతంలో ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) ఏర్పాటు కోసం విశాఖపట్నం పోర్టు అథారిటీ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ముందుకు వస్తున్నట్టు సమాచారం. దాదాపు 5,000 ఎకరాల్లో ఏర్పడనున్న ఈ పరిశ్రమల మండలి ద్వారా 30 నుంచి 50 వేల నేరుగా ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా, పాలి ఇతలిన్, ఎగ్జాన్ మొబైల్, వంటి అంతర్జాతీయ కంపెనీలు కూడా ఇక్కడ భారీ పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని వార్తలు వస్తున్నాయి.

విస్తృతంగా ఉపాధి అవకాశాలు

పోర్టు నిర్మాణం పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనుల్లో వాహనాల ద్వారా, నీటి సరఫరా ద్వారా, వెల్డర్, యంత్రాల ఆపరేటర్లు, సర్వేయర్లు, ఇంజినీర్లు, సెక్యూరిటీ, విద్యుత్ సరఫరా, సిమెంట్ కాంక్రీట్ కాంట్రాక్టు పనుల ద్వారా వందలాది మంది ఉపాధి పొందుతున్నారు. ఇటీవల పర్యటనకు వచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు ఇప్పటికే నాలుగు పరిశ్రమలు నెలకొల్పేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారని వెల్లడించారు. పోర్టు నిర్మాణంతో పాటు అనుబంధ పరిశ్రమలు ఏర్పడితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తృతంగా కలుగుతాయని పేర్కొన్నారు.

పోర్టులో జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులు

రైతాంగానికి ప్రోత్సాహం కరువు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలో కూరగాయల సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నా... అధికారుల నుంచి ప్రోత్సాహం కొరవడడంతో రైతాంగం అనాసక్తి చూపుతున్నారు. కూరగాయలు పండించే రైతులకు 75 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది ఎక్కడా వర్తించిన దాఖలాలు కనిపించటం లేదు. అయితే ఈ సీజన్‌లో రైతులు వరి సాగుపై దృష్టి సారించటంతో మండలంలో కూరగాయల సాగు తగ్గుముఖం పట్టింది. మండలంలో చీపుర్లపాడు, రేగులపాడు, కురుడు, కొత్తపల్లి, అక్కయ్యవలస, సౌడాం, శ్రీజగన్నాథపురం, తర్లిపేట, చిన్నబమ్మిడి, వాంగ్రాడ, హరిశ్చంద్రపురం, కోటబొమ్మాళి పంచాయతీల పరిధిలో సుమారు 250 ఎకరాల్లో కూరగాయలు సాగుచేస్తున్నారు. వరి కంటే అధిక లాభాలు చేకూర్చే ఈ పంటపై రైతులు శ్రద్ధ చూపినప్పటికీ, వాటిని ఎగుమతి చేసే అవకాశం లేక సమీపంలో ఉన్న చీపుర్లపాడు మార్కెట్‌కు కావళ్లతో మోసుకుపోయి ఎంతో కొంత రేటుకు అమ్ముకుంటుంటారు. దీన్ని ఆసరాగా తీసుకున్న దళారులు అందరు ఒక్కటై తక్కువ రేట్లకు కొని ఇష్టానుసారంగా రేట్లు పెంచి వినియోగదారులను దోచుకుంటున్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో బీర, బెండ, పొడవు చిక్కుడు సాగు అధికంగా ఉంది. చీపుర్లపాడు ప్రధాన ఎగుమతి కేంద్రంగా సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, జలుమూరు, సారవకోట మండలాల రైతుల నుంచి కొనుగోలు చేసిన కూరగాయలు చీపుర్లపాడు జాతీయరహదారి జంకూడలి వద్దకు చేరుస్తారు. అక్కడ నుంచి ఇచ్ఛాపురం, బరంపురం, కటక్ వంటి సుదూర ప్రాంతాలకు లారీల ద్వారా ఎగుమతి చేస్తున్నారు. కూరగాయలు సాగును ప్రోత్సహించేందుకు ఉద్యానవనశాఖ ఎలాంటి శ్రద్ధ కనబరచకపోవడంపై రైతుల్లో అవగాహన కొరవడింది. అలాగే జాతీయ రహదారి పక్కన శీతల గిడ్డంగి కేంద్రం నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మండలంలో కూరగాయలు సాగు అధికంగా ఉన్నా ప్రభుత్వ పరమైన ప్రోత్సాహం కొరవడింది. ఉద్యానవనశాఖ అధికారులు జాడ మచ్చుకైనా కనిపించదు. ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేసిన దాఖలాలు లేవు. ఈ ప్రభుత్వమైన కూరగాయల రైతులకు అండగా ఉండి సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చలమయ్యపేట వద్ద బీర సాగు

కురుడు పంచాయతీలో బెండ సాగు

ఉనికి కోల్పోతున్న నౌపడ ఉప్పు

- చరిత్రలో కలిసిపోనున్న సాగు!
- కనుమరుగవుతున్న జీవనాధారం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

ఉప్పు అంటేనే మనిషి బతుకులో విడదీయరాని భాగం. కానీ, ఆ ఉప్పు పంటను సాగు చేసి జీవిస్తున్న వేలాది కుటుంబాల పరిస్థితి ఈ రోజు అశ్రద్ధకరంగా మారింది. జిల్లాలోని నౌపడ ఉప్పు పరిశ్రమ ఒకప్పుడు తూర్పు తీరంలో అతిపెద్ద ఉత్పత్తి కేంద్రంగా పేరుపొందింది. అయితే ఇప్పుడు ఆ చరిత్రాత్మక వృత్తి కనుమరుగవుతున్న దశకు చేరుకుంది.

గత వైభవం

నౌపడ ఉప్పు గల్లాలు ఒకప్పుడు రూ.6 వేలు ఎకరాల భూ భాగంపై విస్తరించి ఉండేవి. సముద్రపు నీటిని సూర్యకాంతితో ఆరబెట్టడం ద్వారా స్వచ్ఛమైన ఉప్పు పంట పండేది. ఈ ప్రక్రియలో వందలాది మంది కార్మికులు పనిచేసి, నేరుగా వేల కుటుంబాలు జీవనం సాగించేవి. ఉత్పత్తి అయిన ఉప్పు రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాలకూ సరఫరా అయ్యేది.

ప్రస్తుతం పరిస్థితి

ఇప్పుడు మాత్రం ఆ దృశ్యం పూర్తిగా మారిపోయింది. సాగు విస్తీర్ణం 2,000 ఎకరాలకు పడిపోయింది. ఉత్పత్తి స్థాయిలు 5 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి కేవలం 1.3 లక్షల టన్నులకు తగ్గిపోయాయి. రాష్ట్రస్థాయిలో ఉప్పు ఉత్పత్తిలో ఏపి వాటా ఒక శాతం కన్నా తక్కువకు చేరింది.

గల్లీలో తయారవుతున్న ఉప్పు

రైతుల కష్టాలు

ఉప్పు రైతులు ఒక్క ఎకరానికి కనీసం రూ.50 వేల ఖర్చు చేస్తున్నారు. దానికి రూ.75 వేల వరకు మాత్రమే ఆదాయం వస్తోంది. ప్రాసెసింగ్ లేకుండా అమ్మే రా ఉప్పు కిలో ధర రూ.2 ఉంటే, అదే ఉప్పు మార్కెట్‌లో ప్రాసెసింగ్ తర్వాత రూ.25కి అమ్ముడవుతుంది. ఈ వ్యత్యాసం రైతుల నష్టాలను మరింత పెంచుతోంది.

లీజు సమస్యలు-ఆందోళనలో రైతులు

ఉప్పు గల్లీల లీజులు పునరుద్ధరించకపోవడం, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు టెండర్లు ఇవ్వాలన్న ఆలోచనలు చిన్న రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మేము పన్నులు చెల్లిస్తున్నాం... అన్ని నియమాలు పాటిస్తున్నాం... అయినా లీజులు రీన్యువల్ చేయడం లేదు. కంపెనీలకు భూములు అప్పగిస్తే మాకు జీవనాధారం ఎక్కడని రైతులు ప్రశ్నిస్తున్నారు.

కాపాడడం ప్రభుత్వ బాధ్యత

నౌపడ ఉప్పు పరిశ్రమ మా వృత్తి మాత్రమే కాదు, మా బతుకుబండి. ఇది కనుమరుగైతే మేము రోడ్ల మీద పడిపోవాల్సిందే. దాన్ని కాపాడుకోవడం ప్రభుత్వాల బాధ్యతని రైతులు రైతులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వాల నిర్లక్ష్యం

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇంత వరకు సరైన దృష్టి పెట్టకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. రవాణా, నిల్వ, మార్కెటింగ్ సదుపాయాలు లేకపోవడం వల్ల ఉత్పత్తి తగ్గిపోగా, రైతులు పెట్టుబడి రాబట్టుకోవడానికే కష్టపడుతున్నారు.

ప్రోత్సహిస్తే పుంజుకోవచ్చు

నిపుణుల అభిప్రాయం ప్రకారం ఉప్పు సాగు పునరుద్ధరణకు మార్గాలు ఇలా ఉన్నాయి. చిన్న రైతులకు సబ్సిడీలు ఇవ్వాలి. ఉప్పు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి. రవాణా సదుపాయాలు మెరుగుపరచాలి. గ్లోబల్ మార్కెట్లో పోటీకి తగిన విధంగా ఉత్పత్తిని ప్రోత్సహించాలి. ఈ చర్యలు తీసుకుంటే నౌపడ ఉప్పు పరిశ్రమ తిరిగి పుంజుకోవచ్చని వారు చెబుతున్నారు.

నౌపడ ఉప్పు పరిశ్రమ ఒకప్పుడు ఉత్తర తీరంలోని ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. ఇప్పుడు మాత్రం అది క్రమంగా కనుమరుగవుతున్న వృత్తిగా మారింది. సరైన మద్దతు అందిస్తే తిరిగి వృద్ధి సాధ్యం. లేనిపక్షంలో వేలాది కుటుంబాలు తమ జీవనాధారం కోల్పోయే ప్రమాదం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.


సాగులేక వదిలేసిన ఉప్పు గల్లీలు

నౌపడలో నిల్వ చేసిన ఉప్పు

జట్కా బండికి ఆదరణ కరువు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

రాజుల కాలంలో ఉన్న రథాలు, గుర్రాలు, జమీందార్ల కాలం నాటి గూడు బళ్లు, జట్కా బళ్లకు ఆదరణ కరువుతుంది. ప్రస్తుతం అత్యంత వేగంగా పయణించే బస్సులు, ఆటోలు, కార్లు ప్రధాన ప్రయాణ సాదనాలుగా మారాయి. అయినప్పటికీ కొన్ని చోట్ల గుర్రంతో నడిచే జట్కా బళ్లు ప్రయాణ సాదనాలుగా కనిపించడం విశేషం. ముఖ్యంగా కోటబొమ్మాళి మండలం తిలారు, నారాయణవలస, జలుమూరు మండలం, పెద్దదూగాం, చిన్నదూగాం గ్రామాలకు చెందిన కొన్ని కుటుంబాలు వేరే వృత్తి చేపట్టలేక బతుకు జట్కా బండిగానే జీవనం సాగిస్తున్నారు. చల్లపేట కూడలి నుంచి తిలారు రైల్వే స్టేషన్ వరకు నడిపే ఈ జట్కా బళ్లపై ఎక్కి ప్రయాణం చేయడమంటే ఇప్పటికీ కొంత మందికి సరదాగానే ఉంటుంది. కానీ, జట్కా నడిపే యాజమానికే రోజంతా కష్టపడినా పూట గడవని పరిస్థితితో జీవిస్తున్నారు. వేలాది రూపాయిల వ్యయంతో గుర్రాన్ని కొని దానికి తర్ఫీదు ఇచ్చి జట్కా బండి నడుపుతున్నామని, గుర్రానికి గ్రాసం కూడా వేయలేని దుస్థితిలో ఉన్నామని జట్కా వారు తెలిపారు. తరతరాల నుంచి సంక్రమించిన ఈ జట్కా బండి వృత్తిని వీడలేక, మరో వృత్తిపై నైపుణ్యం లేక బతుకుతున్నామని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ జట్కా బళ్ల వల్ల వాయు కాలుష్యం ఉండకుండా ఇందనాలు పొదుపు అవుతున్నా ప్రభుత్వాలు, పాలకులు తమను అభినందించాల్సింది పోయి తమను పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. తమ దుస్థితిపై ప్రభుత్వం స్పందించి సంక్షేమ పథకాలు అమలు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని జట్కాదారులు కోరుతున్నారు.

తిలారు నుంచి నడుపుతున్న జట్కా బండి

అధ్వానంగా గ్రామీణ రహదారులు

గోతులమైన లత్సన్నపేట రోడ్డు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారే తప్ప గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కాస్తా చినుకులు పడితే చాలు రహదారులన్నీ బురదమయమై, గోతుల్లో పడి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. గ్రామాల రూపురేఖలు మార్చేశామంటూ ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని రోడ్లు... కూటమి ప్రభుత్వ పాలనలోనూ అలాగే ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈసారైనా తాము గతంలో ఇచ్చిన వాగ్దానాల నేపథ్యంలో టెక్కలి మండలంలోని గ్రామీణ రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటారన్న ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టెక్కలి మండలం 27 పంచాయతీలతో కూడి ఎక్కువ విస్తీర్ణం కలిగి ఉంది. టెక్కలి మండలంలోని సుమారుగా చాలా పంచాయతీలకు సరైన రోడ్డు సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు వేసిన రోడ్లు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో రాకపోకలకు ఆటంకంగా ఉంటుంది. మండల కేంద్రంతో పాటు రహదారికి ఆనుకుని ఉన్న గ్రామాలే కాకుండా మండల శివారు గ్రామాల్లో సరైన రహదారులు లేక నిత్యం వాహన చోదకులు, పాదచారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. టెక్కలి పంచాయతీలో అంతర్గత రహదారులు సక్రమంగా లేవు. మండ పొలం కాలనీ, అయ్యప్పనగర్ తదితర ప్రాంతాల్లో సరైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ లేదు. దీంతో చినుకుపడితే వర్షపు నీరు రోడ్లపైనే ప్రవహిస్తూ... ఇబ్బందులుగా మారుతున్నాయి. తరచూ ఘాటి రోడ్డులో ఆర్‌టిసి బస్సులు అదుపు తప్పి ప్రమాదాలు సైతం జరగడం నిత్యకృత్యంగా మారింది. అలాగే టెక్కలి నుంచి సవరగోపాలపురానికి రోడ్డు శంకుస్థాపన చేసిన నేటి వరకు పనులు ప్రారంభం కాలేదు. పోలవరం పంచాయతీ లత్సన్నపేటకు వెళ్లే దారి గోతులమయంగా మారింది. ఇదే కాకుండా టెక్కలి పంచాయతీలోని పీతాపురం, రహదారి పాట వంతెన నిర్మాణం కలగా మిగిలిపోయింది. వంతెన నీటి ప్రవాహానికి కొట్టికుపోతే పితాపురం-నంబాలపేట గ్రామాలకు టెక్కలి సంబంధాలు తెగిపోతాయి. పలువురు ఆందోళన చెందుతున్నారు. రహదారులు సైతం గోతులమయంగా మారాయి. అధికారులు, ఇటు పాలకులు స్పందించి గ్రామీణ రహదారుల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. కొన్ని రహదారులకు నిధులు మంజూరు చేసినా... సకాలంలో బిల్లులు చెల్లింపులు కాకపోవడంతో కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడంలేదు. మండలంలో గ్రామీణ రహదారుల పరిస్థితి ఇంత అధ్వానంగా ఉంటే పాలకులు మాత్రం ఇదిగో నిధులు మంజూరై పోయాయంటూ ప్రకటనలు ఇస్తునే ఉన్నారు. పనులు మాత్రం ఎక్కడా ప్రారంభిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. ప్రజలను మభ్యపెట్టేందుకే ఈ ప్రకటనలు చేస్తున్నారంటూ పలు వ్యాఖ్యానిస్తున్నారు. మండల శివారు పంచాయతీల్లో రహదారుల దుస్థితి ఇంకెలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా పాలకులు రోడ్డు మరమ్మతులకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టని ఇబ్బందులు

మండలంలోని గ్రామీణ రహదారులు పూర్తిగా రాళ్లు తేలి భయానకంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాలకులు ప్రతిపాదనలకు పరిమితమవుతుంటే, నిధులు మంజూరైతేనే పనులు చేస్తాం, అంతకుమించి మాకేమి పట్టనట్టు అధికారులు వ్యవహరిస్తుండటంపై గ్రామాల్లో అసంతృప్తి వ్యక్తమవుతుంది. రహదారులు బాగోలేక ఎక్కడైనా వాహన ప్రమాదాలు జరిగితే వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రకటనలు ఇవ్వడం, ఇదిగో నిధులు మంజూరంటూ చెప్పడమే అవుతుంది. గ్రామీణ రహదారులపై ఎవ్వరికీ చిత్తశుద్ధి లేదని పలువురు పేర్కొంటున్నారు.

శిథిలావస్థకు చేరుకున్న పితాపురం వంతెన రోడ్డు

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి
45వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
జి. వెంకట సురేష్
ఎ.డి.ఇ (ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్)
కోటబొమ్మాళి మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
45th ANNIVERSARY
ప్రజాశక్తి
మీ..
శ్రేయోభిలాషి
R.W.S

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45th ANNIVERSARY
ప్రజాశక్తి
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
ఇవియే శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి, కోటబొమ్మాళి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
PRAJASAKTI 45
ప్రజాశక్తి
అత్యున్నత లక్ష్యాలు... ఉన్నత విలువలు అంకితభావంతో... వివక్షత పరిస్థితులను అధిగమించి... ప్రజాశక్తి అభివృద్ధికి కృషి చేస్తున్న పాత్రికేయులకు, సిబ్బందికి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బుడ్డా మోహన్‌రెడ్డి
బావనపాడు సర్పంచ్,
వైకాపా మండల పార్టీ అధ్యక్షులు,
శ్రీమతి బుడ్డా రాజ్యలక్ష్మి
ఎంపిటిసి, బావనపాడు,
సంతబొమ్మాళి మండలం

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అనే నినాదంతో ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న 'ప్రజాశక్తి'కు, సిబ్బందికి, విలేకర్లకు శుభాకాంక్షలు
PRAJASAKTI 45
ప్రజాశక్తి
తాడి సింహాద్రి నాయుడు
తెలుగుదేశం పార్టీ నాయకులు,
మాజీ సర్పంచ్, బెజ్జిపల్లి పంచాయితీ,
సింగుపురం, నందిగాం మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
45th ANNIVERSARY
ప్రజాశక్తి
రాజు
వైన్స్
ఆర్.టి.సి
కాంప్లెక్స్ పక్కన,
టెక్కలి.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45th ANNIVERSARY
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
బొడ్డేపల్లి నాగవల్లి - సత్యనారాయణ
మాజీ సర్పంచ్, ఇజ్జువరం టి.డి.పి సీనియర్ నాయకులు, సంతబొమ్మాళి మండలం.

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్న ప్రజా అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి
45వ వార్షికోత్సవం సందర్భంగా ఇవియే శుభాకాంక్షలు
పోలాకి మోహన్‌రావు
సర్పంచ్, కాపుతెంబూరు,
వైసిపి నాయకులు, నందిగాం మండలం.

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
PRAJASAKTI 45
ప్రజాశక్తి
"ప్రతి అక్షరం - ప్రజల పక్షం" అనే నినాదంతో ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న 'ప్రజాశక్తి'కు, సిబ్బందికి, విలేకర్లకు శుభాకాంక్షలు
సూరాడ దాసురాజు, MA
శ్రీకాకుళం జిల్లా తెలుగు యువత కార్యదర్శి
కింజరాపు యువదళం ఉపాధ్యక్షులు,
సామాజిక వేత్త, మరువాడ
సూరాడ ధనలక్ష్మి, B.Sc
సర్పంచ్,
మరువాడ గ్రామ పంచాయితీ,
సంతబొమ్మాళి మండలం.
గంట లోకేష్
మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్,
మరువాడ గ్రామం, సంతబొమ్మాళి మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అరుణా విద్యాలయం - టెక్కలి
The Complete English Medium High School (LKG to 10th)
మీ సేవలో...
30 YEARS
1995 - 2025
ARUNA VIDYALAYAM - TEKKALI
అడ్మిషన్లు జరుగుచున్నవి
గత 30 ఏళ్ళుగా నిలకడగా అద్భుత ఫలితాలు సాధిస్తున్న నమ్మకమైన విద్యా సంస్థ....
6వ తరగతి నుండి
IIT, Medicine Foundation
ప్రత్యేక తరగతులు నిర్వహణ
సెల్ : 8919199218, 8555946453, 8309793964, 8179384062.

ప్రజాశక్తికు 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
PRAJASAKTI 45
ప్రజాశక్తి
ఫ్రెండ్స్
వైన్స్
ఆర్.టి.సి డిపో
దగ్గర,
టెక్కలి

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
PRAJASAKTI 45
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం...
ప్రతి పదం ప్రజా హితం...
